07.04_Thur-Tharanam 1-8.qxd 4/6/2024 8:29 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**ఆదివారం** ఏప్రిల్ 07 2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుఫాల్గుణ మాసం - బహళ పక్షం తిథి:చతుర్దశి రా2.47 రకువారం:ఆదివారం(భానువాసరే) నక్షత్రం:పూర్వాభాద్ర ఉ11.50 వరకుయోగం:బ్రహ్మం రా9.47 వరకుకరణం:భద్ర మ3.59 వరకు తదుపరి శకుని రా2.47 వరకువర్జ్యం:రా8.46 - 10.15దుర్ముహూర్తము:సా4.31 - 5.20అమృతకాలం:తె5.11నుండిరాహుకాలం:సా4.30 - 6.00యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 187 వైఎస్ఆర్/కడప ఆదివారం 07 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 187 YSR/KADAPA Sunday, 07 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## మోదీ పర్యటనతో లక్షద్వీప్‌కు పర్యటకులు పెరిగారు:

### ఇంతియాస్ మహ్మద్

కవరత్తి: ఏప్రిల్ 06 (తరణం బ్యూరో)ప్రధాని మోదీ ఈ ఏడాది జనవరిలో లక్షద్వీప్ దీవులను సందర్శించిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యటకుల సంఖ్య పెరిగిందని అక్కడి పర్యటకశాఖ అధికారి ఇంతియాస్ మహ్మద్ టిబి తెలిపారు.అంతర్జాతీయ, విదేశీ పర్యటకులు ఈ ద్వీపాన్ని సందర్శించడానికి ప్యాకేజీల కోసం తమను సంప్రదిస్తున్నారని, ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున శోధిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో లక్షద్వీప్ మరిన్ని క్రూయిజ్ షిప్ కంపెనీలను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. లక్షద్వీప్‌కు వాయు రవాణాను మెరుగుపరచడం వల్ల పర్యటకులను ఆకర్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన ఆశించారు.ప్రధానమంత్రి మోదీ జనవరిలో కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్‌ను సందర్శించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. "లక్షదీవుల సౌందర్యం, అక్కడి ప్రజల మమకారం చూసి నేనింకా సంభ్రమాశ్చర్యంలోనే ఉన్నా. ప్రకృతి అందాలు, ప్రశాంతమైన వాతావరణంతో ఈ దీవులు మనల్ని మంత్రముగ్ధులను చేస్తున్నాయి. సాహసాలు చేయాలనుకునేవారు.. మీ లిస్ట్‌లో లక్షద్వీప్‌ను కూడా చేర్చుకోండి" అని మోదీ రాసుకొచ్చారు. లక్షద్వీప్‌లో తాను స్నార్కెలింగ్ (%ాఅశీతీఎవశ్రీశ్రీఱఅస్త్ర%) కూడా ప్రయత్నించినట్లు మోదీ తెలుపుతూ ఆ చిత్రాలను కూడా షేర్ చేశారు. 'ఇది ఎంతో అద్భుతమైన అనుభవం' అని పేర్కొన్నారు.విదేశాంగ మంత్రి జైశంకర్ దీనిపై స్పందిస్తూ "ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటన ఈ ప్రాంతంలోని పర్యటక రంగాన్ని ప్రభావితం చేస్తుంది. దీనివల్ల పెద్ద మొత్తంలో సందర్శకులు లక్షద్వీప్ అభివృద్ధికి దోహదపడతారు. వారు అక్కడి ప్రజల ప్రత్యేక సంస్కృతీ సంప్రదాయాలను దగ్గరగా చూడగలుగుతారు" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.ఇదిలా ఉండగా ముంబైకి చెందిన ఒక పర్యటకుడు అమన్ సింగ్ మాట్లాడుతూ "మేము చాలా కాలంగా లక్షద్వీప్‌కు రావాలనుకుంటున్నాము. అయితే ఈ ద్వీపానికి సంబంధించి కొన్ని అపోహలు ఉండడంతో రాలేకపోయాము. ప్రధాని పర్యటన అనంతరం ఇక్కడికి రావడం కష్టమేమీ కాదనిపించింది." అని అన్నారు. దిల్లీకి చెందిన మరో యాత్రికుడు సుమిత్ ఆనంద్ మాట్లాడుతూ, తనకు లక్షద్వీప్‌కు రావాలనే కోరిక ఎప్పుడూ ఉండేదని, అయితే ప్రధాని మోదీ ఫొటోలు, వీడియోలను చూసిన తర్వాత కచ్చితంగా ఈ ప్రాంతాన్ని చూడాలని నిశ్చయించుకున్నానని తెలిపారు.



## బాబాయి హత్యపై జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారు:

### షర్మిల



కడప: ఏప్రిల్ 06 (తరణం బ్యూరో)వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి సీఎం జగన్ టికెట్ ఎలా ఇస్తారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. కడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె పెద్దదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం మాట్లాడారు. వివేకా కేసులో అవినాశ్‌ను సీబీఐ నిందితుడిగా తేల్చిందన్నారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని కోరారు. హత్య రాజకీయాలను ప్రోత్సహించే వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు."ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన జగన్.. ఒక్కటైనా నెరవేర్చారా?. ముస్లింల పక్షాన నిలబడేది కాంగ్రెస్ మాత్రమే. స్థానిక ఎంపీ అవినాష్ రెడ్డి ఒక్క రోజు కూడా కడప స్టీల్ ప్లాంట్‌పై మాట్లాడలేదు. కడప ప్రజలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటా. వైఎస్సార్‌లా సేవ చేస్తా" అని షర్మిల అన్నారు

## కాంగ్రెస్ మేనిఫెస్టోలో 'థాయ్‌లాండ్'...

### బీజేపీ విమర్శల దాడి

ఢిల్లీ, ఏప్రిల్ 06 (తరణం బ్యూరో): సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోపై బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శల దాడి చేస్తోంది. ఆ పార్టీ మేనిఫెస్టోలో న్యూయార్క్, థాయ్‌లాండ్‌ల ఫోటోలను ఉపయోగించారని బీజేపీ నేత సుధాన్షు త్రివేది ఆరోపించారు.రాహుల్ గాంధీకి ఇష్టమైన గమ్యస్థానం థాయిలాండ్'"కాంగ్రెస్ మేనిఫెస్టోలో నీటి నిర్వహణపై ఓ చిత్రం ఉంది. ఈ చిత్రం న్యూయార్క్‌లోని బఫెలో నదికి సంబంధించినది. తమ సోషల్ మీడియా ఛైర్‌పర్సన్ ట్విటర్ నుండి ఎవరు ట్వీట్ చేస్తున్నారో వారు ఇప్పటి వరకు దీన్ని గుర్తించలేకపోయారు. కానీ వారికి ఈ చిత్రాన్ని ఎవరు పంపారు? పర్యావరణ విభాగం కింద, రాహుల్ గాంధీకి ఇష్టమైన గమ్యస్థానమైన థాయ్‌లాండ్ నుండి ఒక చిత్రాన్ని పెట్టారు. వీటన్నింటినీ తమ మేనిఫెస్టోలో ఎవరు పెడుతున్నారు?" అని సుధాన్షు త్రివేది అన్నారు.'విదేశీ ఫొటోలను అరువు తెచ్చుకుంటున్నారు'"తప్పు ఫోటోలు ఉపయోగించడం పెద్ద సమస్య కాదు. అయితే ఈ ఫోటోలు విదేశీ సంస్థలకు సంబంధించినవి. ఇప్పటి వరకు విదేశాలకు వెళ్లి భారత్, ప్రధాని నరేంద్ర మోదీ పరువు తీస్తున్నారు. కానీ ఇప్పుడు వారు తమ మేనిఫెస్టో కోసం విదేశీ ఫోటోలను అరువు తెచ్చుకుంటున్నారు" అని విమర్శించారురాహుల్ గాంధీ హాలిడే టూర్‌లా ఉంది'రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై బీజేపీ మరో నేత అమిత్ మాల్వియా విరుచుకుపడ్డారు. "భారతదేశం కోసం మేనిఫెస్టోను సిద్ధం చేస్తున్నామని, రాహుల్ గాంధీ కోసం హాలిడే టూర్ షెడ్యూల్‌ను రూపొందించడం లేదన్న విషయాన్ని కాంగ్రెస్ మర్చిపోయినట్లు కనిపిస్తోంది" అన్నారు.ఎన్నికలు ముగిసిన వెంటనే రాహుల్ గాంధీ మరో హాలిడే ట్రిప్ కోసం థాయ్‌లాండ్‌కు వెళ్లినా ఆశ్చర్యపోనవసరం లేదని మాల్వియా 'ఎక్స్' పోస్ట్‌లో రాశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కూడా స్పందించారు. మేనిఫెస్టోను రూపొందించడానికి విదేశీ ఏజెన్సీని నియమించారా అని ప్రశ్నించారు.




## జగన్ ఆఫ్రికాను ఆదర్శంగా తీసుకొని ఏపీని నట్టేట ముంచారు:

### నారా లోకేశ్



అమరావతి: ఏప్రిల్ 06 (తరణం బ్యూరో)తెదేపా-జనసేన కూటమి అధికారంలోకి రాగానే ఉద్యోగుల బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.తాడేపల్లిలో పూజిత అపార్టుమెంట్ వాసులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు నెలాఖరునే జీతాలు చెల్లించారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వ హయాంలో ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. మంగళగిరిని అభివృద్ధి చేయాలంటే వచ్చే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 2019లో ఎక్కడైతే అభివృద్ధి ఆగిపోయిందో.. అక్కడి నుంచి తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. సీఎం జగన్ ఆఫ్రికాను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రాన్ని నట్టేట ముంచారని నారా లోకేశ్ విమర్శించారు.

## అయోధ్యలో శ్రీరామ నవమి సన్నాహాలు.

### . 24 గంటలూ దర్శనం

అయోధ్య: ఏప్రిల్ 06 (తరణం బ్యూరో) శ్రీరామ నవమి వేడుకలకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 17న శ్రీరామ నవమి. ఆరోజు అయోధ్యలో జరిగే ఉత్సవాల కోసం దేశ ప్రజలంతా ఎదురుచూస్తున్నారు.ఆ రోజు ఆలయంలో ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారనే విషయాన్ని ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ మీడియాకు తెలిపారు. శ్రీరామ నవమినాడు ఆలయంలో జరిగే పూజాదికార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేయనున్నామని చంపత్ రాయ్ తెలిపారు. అలాగే నగరపాలక సంస్థ నగరంలో 100 చోట్ల ఎల్ఈడీ టీవీలను ఏర్పాటు చేయనుందని అన్నారు. ఉత్సవాల ప్రత్యక్ష ప్రసారాలకు సంబంధించి తమ సూచనను ప్రసార భారతి ఆమోదించిందన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులు ఎండబారిన పడకుండా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని, అలాగే తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు. శ్రీరామ నవమికి వచ్చే భక్తుల సంఖ్య లక్షల్లో ఉంటుందని భావిస్తున్నామన్నారు. రామాలయంలో భక్తుల దర్శనం కోసం ఏడు లైన్లు ఏర్పాటు చేస్తున్నామని చంపత్ రాయ్ తెలిపారు. ఇప్పటి వరకు నాలుగు లైన్లు మాత్రమే ఉన్నాయని, మరో మూడు లైన్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భక్తులు తమ వెంట ఆలయంలోనికి మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని తెలిపారు. దర్శనం త్వరగా జరిగేలా పలు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆలయాన్ని ఏప్రిల్ 16, 17, 18వ తేదీల్లో మూడు రోజుల పాటు 24 గంటలూ తెరిచివుంచేలా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశప్రజలంతా ప్రసార భారతి ద్వారా, ఇంట్లో నుంచే రామ్‌లల్లాను దర్శించుకోవచ్చన్నారు.



## భారత్‌లో ఎన్నికలు.. చైనా ప్లాన్‌పై హెచ్చరించిన మైక్రోసాఫ్ట్

ఢిల్లీ: ఏప్రిల్ 06 (తరణం బ్యూరో)దేశంలో ఎన్నికల హడావుడి నడుస్తోంది. ఈసారి ఎన్నికలను అధికార బీజేపీ సహా ప్రతిపక్ష కూటమి నేతలు సీరియస్‌గానే తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో సందట్లో సడేమియాలాగా చైనా జోక్యం జోక్యం చేసుకునే అవకాశాలు ఉన్నట్టు మైక్రోసాఫ్ట్ ఆందోళన వ్యక్తం చేసింది.ఈ మేరకు మైక్రోసాఫ్ట్ తెలిపిన వివరాల ప్రకారం.. భారత్‌లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో చైనా జోక్యం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చైనా.. లోక్‌సభ ఎన్నికలపై ప్రభావం చూపే ఛాన్సు ఉంది. ఏఐ ఆధారిత కాంటెంట్‌తో అమెరికా, దక్షిణ కొరియా దేశాల ఎన్నికలపైన కూడా ప్రభావం పడే అవకాశాలున్నాయి.ఎన్నికల వేళ ఏఐ ఆధారిత కాంటెంట్‌ను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రచారం చేయనున్నారు. కీలకమైన ఎన్నికలు తమకు అనుకూలంగా ఉండే రీతిలో ఆ ప్రచారం జరిగే అవకాశం ఉంది. సోషల్ మీడియా వేదికగా మీమ్స్, డీప్ ఫేక్ ఫొటోలు, వీడియోలు, ఆడియో రూపంలో ఆ కామెంట్ ఉండే అవకాశం ఉంది. అలాగే, చైనా పొజిషన్‌ను సపోర్టు చేసే రీతిలో వాటిని రూపొందించనున్నారు. అయితే, ఇలాంటి ఎత్తుగడలతో జనరల్ ఎలక్షన్స్‌లో ప్రభావం చూపడం తక్కువే అన్న అభిప్రాయాన్ని కూడా మైక్రోసాఫ్ట్ వ్యక్తం చేసింది.ఇదిలా ఉండగా.. చైనా ఇప్పటికే ఈ ఏడాది జనవరిలో తైవాన్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఏఐ ఆధారిత తప్పుడు కంటెంట్‌ను వ్యాప్తి చేయించిందని తెలిపింది. ఈ విధంగా విదేశీ ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ఒక ప్రభుత్వ సంస్థ ఏఐ కంటెంట్‌ను వినియోగించడం ఇదే తొలిసారి అని మైక్రోసాఫ్ట్ పేర్కొన్నది.

## ఉగ్రవాదులు పాక్ పారిపోయినా'..: రక్షణమంత్రి స్ట్రాంగ్ వార్నింగ్

ఢిల్లీ: ఏప్రిల్ 06 (తరణం బ్యూరో)పాకిస్థాన్ లో ఉగ్రవాదుల మిస్టరీ మరణాల వెనుక భారత్ హస్తం ఉందంటూ యూకే మీడియా రాసిన కథనంపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా స్పందించారు.దేశ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఉగ్రవాదులను ప్రభుత్వం విడిచిపెట్టదని తేల్చిచెప్పారు. జాతీయ మీడియాతో మాట్లాడుతూ కేంద్రం వైఖరిని స్పష్టం చేశారు."దేశంలో శాంతికి విఘాతం కలిగించేందుకు ఏ ఉగ్రవాది అయినా ప్రయత్నిస్తే.. తగిన సమాధానం చెప్తాం. ఒకవేళ వారు పాకిస్థాన్‌కు పారిపోయినా వదలం. అక్కడికి వెళ్లి మరీ మట్టుపెడతాం. ప్రధాని మోదీ చెప్పింది అక్షరాలా నిజం. భారత్ శక్తిని పాకిస్థాన్ అర్థం చేసుకోవడం ప్రారంభించింది. అలాగే భారత్ ఎప్పుడూ ఏ దేశంపై దాడి చేయదు. వారి భూభాగాలను ఆక్రమించేందుకు యత్నించదు. తన పొరుగుదేశాలతో సత్సంబంధాలను కొనసాగించాలని కోరుకుంటుంది. ఎవరైనా అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే మాత్రం ఉపేక్షించదు" అని స్పష్టం చేశారు.బ్రిటన్‌కు చెందిన 'ది గార్డియన్' పత్రిక భారత్‌పై ఇటీవల తీవ్ర ఆరోపణలు చేసింది. 2019లో పుల్వామా ఘటన తర్వాత నుంచి దేశానికి ప్రమాదకరంగా మారుతున్న వ్యక్తులను న్యూఢిల్లీ లక్ష్యంగా చేసుకొందని పేర్కొంది. భారత విదేశీ ఇంటెలిజెన్స్ సంస్థ 'రా' దాదాపు 20 హత్యలు చేసి ఉంటుందని ఆరోపించింది. భారత్, పాక్ ఇంటెలిజెన్స్ అధికారులు ఇచ్చిన సమాచారం ఆధారంగానే కథనం రాసినట్లు పేర్కొంది. దీనిపై ఇప్పటికే మన విదేశాంగ శాఖ స్పందించింది. ఇది పూర్తిగా తప్పుడు సమాచారమని, భారత వ్యతిరేక ప్రచారమని పేర్కొంది. ఇతర దేశాల్లో లక్షిత హత్యలు భారత్ ప్రభుత్వ విధానం కాదని పునరుద్ఘాటించింది.



07.04_Thur-Tharanam 1-8.qxd 4/6/2024 8:29 PM Page 2



# ఘనంగా అనకాపల్లిలో బీజేపీ 44,వ ఆవిర్భావ దినోత్సవం




(అనకాపల్లి.ఏప్రియల్06, తరణం ప్రతినిధి)స్థానిక బీజేపీ కార్యాలయంలో శనివారం బీజేపీ 44,వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్ మాట్లాడుతూ..దేశ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా మిఠాయిలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వరావు, బాలరాజు,కోణతాల అప్పలరాజు,యల్లపు సన్యాసి నాయుడు,మహిళా సెక్రెటరీ నాగమణి,బుద్ధ చంద్ర వాణి, సీతా రాం,నరసింగరావు,కర్రి నాయుడు,నర్సింగ్ యాదవ్,భాస్కరరావు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాలతో బ్రహ్మంగారి మఠం పోలీస్ స్టేషన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 06(తరణం విలేఖరి) : జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మైదుకూరు రూరల్ బ్రహ్మంగారి మఠం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బ్రహ్మంగారి మఠం పి.యస్. యస్.ఐ. విద్యాసాగర్ ఆధ్వర్యంలో పోలీస్, సీ.ఆర్.పీ.యఫ్. బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. క్రిటికల్ గ్రామాలైన రేకులకుంట, నంది పల్లి, కమ్మవారి పల్లి, చౌదరివారి పల్లి, డి.నేలటూరు, సోమిరెడ్డి పల్లి, పెద్దిరాజు పల్లి గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తోట్లపల్లె అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి






బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 06(తరణం విలేఖరి) : మండల కేంద్రమైన బ్రహ్మంగారి మఠంలో మండల వాసి అయిన ఆదోని సీఐ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని తోట్లపల్లి అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. అనంతరం విరజానంద స్వామిని సీఐ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళలకు సంక్షేమానికి పెద్ద పేట

### గూడూరు అభ్యర్థి తనయుడు రేవంతు చక్రవర్తి.





నెల్లూరు ఏప్రిల్ 6(తరణం బ్యూరో )అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కూడా ఆయనను ఆదరించాలని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి కోరారు.గూడూరు పట్టణంలోని పదో వార్డులో వైకాపా అద్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలిసి ఓట్లేయాలని అభ్యర్ధించారు.గూడూరు పట్టణంలోని పదో వార్డులో వైకాపా అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి పాల్గొన్నారు.ఆయనకు స్దానిక నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.వార్డులో ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలిశారు.సంక్షేమ పథకాలు అందాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాలని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో తన తండ్రిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.అనంతరం మేరిగ రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ...సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేశారని,పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.వచ్చే ఎన్నికల్లో ఆయనను మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.అలాగే తన తండ్రి మురళీధర్ ను గూడూరునుండి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అద్యక్షుడు బోమిడి శ్రీనివాసులు,నాయకులు బట్టా గోపీ యాదవ్,హర్ష గౌడ్,ప్రశాంత్ రెడ్డి,శివ చైతన్య,అన్నం మురళి,సూర్య గౌడ్,రఫీ,అల్తాఫ్,షబ్బీర్,బొడ్డు జయరామయ్య,వినోద్ కుమార్,శ్రీధర్ రెడ్డి,చింతల శ్రీనివాసులు,శివ,గురవయ్య,మురళి,పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మేధావుల మౌనం రాష్ట్ర పేదల భవిష్యత్తుకి ప్రమాదం..?

### తటస్థుల చూపు ఎవరివైపు..?
### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పినపల్లి భాస్కరాచారి.



మదనపల్లె ఏప్రిల్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మేధావుల మౌనం పేదల భవిష్యత్తుకి పెను ప్రమాదకరమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం అయన మాట్లాడుతూ తటస్థుల వైఖరి ఎటు వైపు వుంటుందో వారికే అధికారం వరించబోతొందనే విషయాన్ని స్పష్టం చేశారు. ఎన్నికలు సమిపిస్తున్న నేపథ్యంలో మేధావులు మౌనం వీడి సమాజాన్ని జాగృతం చేయాలన్నారు. పాలక,ప్రతి ప్రతిపక్షాలు తీసుకుంటున్న నిర్ణయాలపై పేద,బడుగు, బలహీన వర్గాలకు మేలు జరుగుతోందా, లేదా నష్టం చేస్తున్నారా అనే విషయాలపై స్పందించాల్సిన అవసరం మేధావులపై ఎంతైనా ఉందన్నారు. పేదవారు తక్కువ ఖర్చుతో భోజనం తినే అన్నా క్యాంటీన్లు మూసి వేసినప్పుడు ఏ ఒక్క మేధావి నోరు మెదపలేదని, పేద వారికి ఉపాధి ఇచ్చే నిర్మాణ పనులు ఆగేలా ఇసుక రద్దు నిర్ణయం ఏ ఒక్క మేధావికి కానరాలేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు ఉన్నత చదువు చదవడానికి ఫీజు రీయింబర్స్మెంట్ రద్దు చేసినపుడు గొంతెందుకు మెదప లేదని, పేదలు ప్రయాణించే ఆర్టీసి విద్యుత్ బస్ ఛార్జీలు పెంచినపుడు భారం తగదని ఎవ్వరు అనలేదే ఎందుకని సూటిగా ప్రశ్నించారు. పేదవాడి బలహీనత ఆసరాగా చేసుకుని మద్యం ధరలు భారీగా పెంచిన మేధావులు తప్పు అని చెప్పలేక పోవడం బాధాకరమన్నారు. పేరుకు మాత్రమే పేదవారి పక్షమని చెప్పుకుంటూ పేదల జేబుకి చిల్లులు పెట్టిన ఉదంతాలు అనేకం ఉన్నా మేధావుల మౌనం వీడలేదన్నారు. రాష్ట్రంలో ప్రజల హక్కులు, స్వేచ్చను హరించే విధానాలపై మేధావులు తమ గళం వినిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ పెన్షన్ పంపిణీ చేసే అవకాశం ఉన్నా వృద్ధులు, రోగులకు, మహిళలకు ఇబ్బంది కలిగించే వ్యవహార శైలిపై ప్రేమ పేదవారిపైనా.? లేదా పెత్తందారులపైనా.? స్పష్టత రావాల్సి ఉందన్నారు. త్వరలో జరుగబోవు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు, తటస్థులు తమ ఓటుతో రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే నాయకులని ఎన్నుకోవాలని డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి విజ్ఞప్తి చేశారు.

# 37,వ వార్డు "వాసుపల్లి" ప్రచారంలో జన ప్రభంజనం

### ఈ వార్డు నుండి3000 మెజార్టీ సాధిస్తాం.
### రెల్లి కులస్తులు, మత్స్యకారుల ఆదరణకు కృతజ్ఞతలు
### ..దక్షిణ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ కుమార్



(విశాఖపట్నం.ఏప్రియల్ 06, తరణం ప్రతినిధి)స్థానిక 37,వ వార్డు లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ప్రచారంలో మత్స్యకారులు రెల్లి కులస్తుల మహిళలు అడుగడుగునా హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.ఈ వార్డులో రెండోవ రోజు 37వ వార్డు బీచ్ రోడ్డు కొత్త అగ్రహారం కాలనీ నుండి ప్రచారం ప్రారంభించారు. అక్కడి నుండి భజన కోవెల, ఆస్పాప్ వీధి,రెల్లి వీధి జబ్బర్ తోట,పెయిన్ దొర పేట,గాంధీ బొమ్మ వరకు ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను పలకరిస్తూ రెండు ఓట్లను ఒకటి ఎంపీ బొత్స ఝాన్సీ కి,మరొకటి మీ వాసుపల్లికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ స్థానికంగా ఓటర్లను ఇన్ఫ్లూన్స్ చేసే కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైపుల అప్పారావు కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నామన్నారు.అలాగే 37వ వార్డుకి కనెక్టింగ్ రోడ్డు కలిగిన 30 వ వార్డులో రెల్లి కులస్తుల నివసించే ప్రాంతానికి కేవలం 6 అడుగుల ఉన్న దానిని 20 అడుగుల రోడ్డు వేయించామన్నారు.37 వార్డులో సుమారు పది కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జగనన్న ప్రభుత్వంలో జరిగాయన్నారు. ఇక్కడ పేద వాళ్లకు గృహాలు మంజూరు చేశామన్నారు.మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానికంగా మిగిలి ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ప్రముఖ సర్వే టైమ్స్ నౌ లో వైసిపి ప్రభుత్వానికి 23 ఎంపీ సీట్లు వస్తాయని చెప్పడంలో ప్రజల గుండెల్లో జగనన్న జననీరాజనాలు అంబరాన్ని అంటాయన్నారు.175 నియోజకవర్గాలకు 175 నియోజకవర్గాలు అఖండ మెజార్టీతో మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మరో 20 ఏళ్లు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు.ప్రచారంలో వైసిపి జిల్లా నగర వైసిపి జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, దక్షిణ ఎన్నికల పరిశీలకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్ తనదైన శైలిలో వాసుపల్లి బొత్స ఝాన్సీ లకు ఓటు వేసి గెలిపించుకోవాలని అభ్యర్థించారు.కార్యక్రమంలోరెల్లి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్ రావు,37వ వార్డు వైసిపి నాయకులు ధన గనగళ్ళ రామరాజు,డేవిడ్ రాజు,కోసరపు వాసు,అశోక్ ఏసు,వెంకటలక్ష్మి, పులిరాజు, ఆదిలక్ష్మి వెంకటలక్ష్మి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న చందన సమర్పణకు లక్ష విరాళం

### మే 10న సింహాద్రి నాధుడు నిజరూప దర్శనం
### దాతల సహకారంతోనే దేవాలయాల అభివృద్ధి
### ఈవోకు చెక్ అందించిన ధర్మకర్తలి మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు దంపతులు



(సింహాచలం.ఏప్రిల్ 06, తరణం ప్రతినిధి)దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలము శ్రీ వరహాలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో మే 10న అప్పన్న నిజరూప దర్శనం అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే చందన సమర్పణకు సంబంధించి అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు దంపతులు శనివారం ఆలయ ఈవో సింగం శ్రీనివాస్ మూర్తిని కలిసి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దాతల సహకారంతోనే దేవాలయాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయన్నారు.ఇటీవలే సింహగిరిపై చేపట్టిన శ్రీ నారసింహమహా యజ్ఞం పూర్తి స్థాయిలో విజయవంతం కావడానికి దాతల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. చందన సమర్పణ కు ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తొలి విరాళం అంద చేయడంఅభినందనీయం అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి యేటా చందన సమర్పణకు సంబంధించి తాను లక్ష చొప్పున విరాళంగా అందించడం జరుగుతుందన్నారు.అలాగే గతంలో దేవస్థానం అమలు చేసిన స్వర్ణ తులసీదళాలు, స్వర్ణ పుష్పార్చనకు సంబంధించిన పథకాలకు బంగారము కొనుగోలు కోసం విరాళం అందజేశానన్నారు. అన్నప్రసాదానికి గతములో మూడు లక్షలు విరాళం అందజేసినట్లు చెప్పారు. కవచం కోసం 27 కేజీ లు ఇత్తడి,వివిధ సామాగ్రి ఇవ్వడం జరిగింది అన్నారు.రెండు పర్యాయాలు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడిగా సేవలు అందించే అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతము గాభావిస్తున్నట్లు శ్రీను బాబు చెప్పారు.సింహాచలం గ్రామంలో జన్మించిన వారికి పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయని,అటువంటి గ్రామంలో జన్మించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.ఆలయ స్థానా చార్యులు టీపీ రాజ గోపాల్, ఏఈవో ఆనంద్ కుమార్ తదితరుల పాల్గొన్నారు,తొలుత సిరి లొలికించె సింహాద్రి నాధుడు ను శ్రీను బాబు తన కుటుంబ సభ్యులు తో కలిసి దర్శించుకున్నారు.

07.04_Thur-Tharanam 1-8.qxd 4/6/2024 8:29 PM Page 3



# ఘనంగా బిజెపి 44వ వ్యవస్థాపక దినోత్సవం

రాజంపేట.ఏప్రిల్.6 (తరణం ప్రతినిధి) రాజంపేట పాత బస్టాండ్ కూడలి నందు భారతీయ జనతా పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం బిజెపి జెండాను ఎగరవేసి కార్యకర్తలు ప్రజలతో కలిసి మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఒకనాడు రెండు సీట్లతో ప్రారంభమై నేడు 303 సీట్లతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా 18 కోట్ల సభ్యత్వంతో ఉన్నటువంటి పార్టీలో మనందరం కలిసి పనిచేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఆనాడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ,దీన దయాలు ఉపాధ్యాయ వేసిన బాటలో పయనిస్తూ నేటికీ మూల సిద్ధాంతాన్ని పార్టీ పాటిస్తూ ఏకాత్మతా మానవతా వాళ్ళ సిద్ధాంతాన్ని అంథోదయ స్ఫూర్తిని నింపుకొని దేశంలో చిట్టచివరి వ్యక్తి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనే లక్ష్యంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు ప్రపంచ పరిస్థితిలకు అనుగుణంగా సమకాలిన రాజకీయాలు చేస్తూ నేడు ప్రపంచంలోనే భారతదేశం ఐదవ అగ్రగామి దేశంగా ఉండడానికి కృషి చేసిన అనేకమంది నాయకులకు కృతజ్ఞతలు తెలపడం జరుగు తుందన్నారు. అలాగే 2047కు ఈ దేశం ప్రపంచంలో మూడో స్థానంలో ఉండాలనే లక్ష్యంతో ప్రపంచ విశ్వ గురువుగా చూడాలని, మనందరి కళ నెరవేరాలని దానికి అనుగుణంగా ప్రతి కార్యకర్త రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పట్టుపోగుల సూర్యచంద్ర, బిజెపి ఎస్సీ మోర్చా



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరిప్రసాద్, బిజెపి రాజంపేట మండల ఉపాధ్యక్షులు డాక్టర్ వేణు ప్రసాద్ రాజు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్ ,బిజెపి బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు మీ ఇంటి భవితకు గ్యారెంటీ:

### పూజిత రిత్విక్

(అనకాపల్లి.ఏప్రియల్06, తరణం ప్రతినిధి)తెలుగు మహిళ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ మాజీ చైర్మన్ కోట్ని ఉమా ఆధ్వర్యంలో శనివారం ోట్ని వీధి,సరిసా వారిదొడ్డి లక్ష్మీనారాయణ నగర్ తదితర ప్రాంతాల్లో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థుల విజయానికి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ ఉమ్మడి మేనిఫెస్టోలో కార్యక్రమాల్ని సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ఓటర్లకు వివరిస్తూ ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ కోడలు రిత్విక్ భార్య పూజిత మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ కు మేము కొత్త అయినప్పటికీ ప్రజా సమస్యల పట్ల రమేష్ ముందు ఉంటారని సమస్య పరిష్కారమయ్యే వరకు నిరంతరం అధికారులను సంప్రదిస్తూనే ఉంటారని,ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తామని ప్రాంతాల పట్ల బేధాభిప్రాయాలు ఉండవని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా నిబద్ధతతో పనిచేస్తారని రానున్న కూటమి ప్రభుత్వంలో ముఖ్యంగా మహిళలకు ఆర్థికంగా సామాజికంగా,ఉండే విధంగా సూపర్ సిక్స్ పథకాలు తల్లికి వందనం చదువుకున్న పిల్లలు ఎంతమంది ఉన్నా రూ.15000/-రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లాల్లో గ్యాస్ బండ సంవత్సరానికి మూడు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని 18 సంవత్సరాలు నిండిన మహిళలకు 1500 ప్రతి నెల ఇస్తారని,50 సంవత్సరాలు వచ్చిన బీసీలకు రూ.4,000/- పెన్షన్ ఇటువంటి పథకాల వల్ల మహిళలు ఆర్థికంగా తమ కుటుంబ పోషణకి ఇబ్బందులు లేకుండా చంద్రబాబు విజన్ ఆలోచనతో ప్రవేశపెట్టారు కాబట్టి ప్రతి ఒక్కరూ జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ గుర్తు గ్యాస్ గుర్తుని,పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ గుర్తు



కమలం గుర్తుకు రెండింటికి మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపిస్తారని మీ ఆశీర్వాదం కావాలని ఇంటింటిని సందర్శించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఎం రమేష్ చెల్లెలు విజయ మరదలు విజయశ్రీ తెలుగు మహిళ నాయకురాలు ప్రసన్న లక్ష్మి హేమ భారతి సరోజ పార్వతి నాగమణి శ్రీలత కుమారి నాగరత్నం, బుద్ధ చంద్ర వాణి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఆంగ్లభాషపై పట్టు సాధించాలి:

### ప్రిన్సిపల్ డా.ఐ విజయబాబు

(విశాఖపట్నం.ఏప్రియల్06, తరణం ప్రతినిధి)స్థానిక డా.వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఉత్తమ అభ్యసన ప్రక్రియల్లో భాగంగా ఆంగ్ల విభాగపు లెక్చరర్ డా. సి.వి.ఎస్.రవీంద్రనాథ్ విద్యార్థులకు సులభ పద్ధతి లో ఆంగ్ల భాష ను నేర్చుకొని,భాష పై పట్టు సాధించడమే కాకుండా పరీక్షల్లో అధిక మార్కులు సాధించే విధంగా, ఆంగ్ల భాష మరియు దాని అనుబంధ సబ్జెక్టు అయిన "ఎ కోర్స్ ఇన్ రీడింగ్ అండ్ రైటింగ్," "ఇంట్రడక్షన్ టు ఎలిజబెత్ లిటరేచర్," మరియు "బిజినెస్ రైటింగ్" లపై స్టడీ మెటీరియల్ ను స్వయంగా రచించడమే కాకుండా ఉచితంగా విద్యార్థులకు అందచేసారు. విద్యార్థులకు వారి ఆంగ్ల భాషా నైపుణ్యాలు మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నందుకు, డాక్టర్ రవీంద్రనాథ్ ను కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ విజయబాబు అభినందించారు,స్టడీ మెటీరియల్ కాపీలను విద్యార్థి ప్రతినిధులు వినీత,సుశీల, శామ్యూల్ మరియు సుమశ్రీ లకు ఉచితంగా పంపిణీ చేశారు.అంతే కాకుండా స్టడీ మెటీరియల్ సాఫ్ట్ కాపీలను విద్యార్థుల వాట్సాప్ గ్రూపులలో అందుబాటులో ఉంచారు.ఇతర ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ రవీంద్రనాథ్ యొక్క ప్రయత్నాన్ని మెచ్చుకుంటూ ప్రశంసలు అందచేశారు.ఆంగ్ల భాషా అభ్యాసంలో సవాళ్లను ఎదుర్కొంటున్న వారితో సహా విభిన్న నేపథ్యాల నుండి విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి కళాశాల చేసే ప్రయత్నాలలో ఇది ఒక భాగం అని ప్రిన్సిపాల్ విజయబాబు చెప్పారు. ఈ సందర్భంగా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ ఔత్సాహికులకు ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ మిశ్రమ పద్ధతి లో కోచింగ్ ఇవ్వాల్సిందిగా కళాశాల ఆంగ్ల అధ్యాపకులను కోరారు.ఈ విధానం కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థులకు



ప్రయోజనం చేకూర్చడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర సంస్థల విద్యార్థులకు కూడా తోడ్పాటునిస్తుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.పి.జయ, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ కె. రవిబాబు,ఇంగ్లీషు విభాగాధిపతి డాక్టర్ ఆర్. రాణి,ఆంగ్ల అధ్యాపకులు డా. పి.పద్మప్రియ,డా.ఎస్.వి. రామారావు,టి.రామకృష్ణ పాల్గొన్నారు.

# 50వేలపై నగదుకు సరైన పత్రాలు ఉండాలి..

### ఎస్ ఐ విజయ్ కుమార్




నెల్లూరు ఏప్రిల్ 6(తరణం బ్యూరో )త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారులు, పోలీసులు చెక్ పోస్టుల వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఎవరి వద్దనైనా నగదు ఉంటే అందుకు సంబంధించిన వివరాలు ఆరా తీస్తున్నారు. బిల్లులు ఉంటే ఆ వాహనాలను విడిచి పెడుతున్నారు.ఈ క్రమంలో భాగంగానే సైదాపురం సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఎస్ఐ విజయ కుమార్ వాహనాలు తనిఖీ చేశారు. సైదాపురం సమీపంలోని తూర్పుపూండ్ల రహదారి వద్ద పోలీసులు చెక్ పోస్టు



ఏర్పాటుచేశారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు చెక్ పోస్టు ఏర్పాటు చేసి విధిగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా స్థానిక ఎస్ఐ విజయ కుమార్సిబ్బందితో కలిసి శనివారం వాహనాలను కుణ్ణంగా పరిశీలించారు. సైదాపురం ప్రాంతం నుండిగూడూరుకు వెళ్తున్న కారును ఎస్ఐ తనిఖీ చేయగా అందులో లక్ష రూపాయల నగదుఉండడాన్ని గుర్తించి ప్రశ్నించారు. మద్యం దుకాణానికి సంబందించిన మొత్తాన్ని బ్యాంకులో జమచేసేందుకు తీసుకెళుతున్నామని, అందుకు సంబందించిన పత్రాలను మద్యం దుకాణం సూపర్వైజర్ చూపించడంతో ఎస్ఐ ఆ వాహనాన్ని విడిచి పెట్టారు.ఆయన వెంట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు

సిద్ధవటం ఏప్రిల్ 6(తరణం విలేఖరి) మండలకేంద్రమైన సిద్ధవటం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం తహసీల్దార్ మురాషావలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యాలయ సిబ్బందికి కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్థిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు. ప్రజలు వేసవిలో తాగునీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మాధవి లత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అనురాధ, జూనియర్ అసిస్టెంట్ శ్రీవాసులు, వీఆర్వో లు, వీఆర్ఏ లు పాల్గొన్నారు.

# నవోదయకు ఎంపికైన విద్యార్థి




సిద్ధవటం ఏప్రిల్ 6 (తరణం విలేఖరి) సిద్ధవటం మండలం పార్వతీపురం ఎస్పీ బీవీడీ సభ ప్రాథమిక పాఠశాల ( ఎడిటెడ్ ) నందు చదువుతున్న 5 వ తరగతి చదువుతున్న పట్రా నిఖిల్ జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల కృషి ఉంటే విద్యార్థులు ఎన్నో ఉన్నతమైన శిఖరాలకు ఎదుగుతారని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను సాధించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని -2 అరుణ ఉపాధ్యాయులు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శని త్రయోదశి పూజలు



సిద్ధవటం ఏప్రిల్ 6 (తరణం విలేఖరి) కడప చెన్నై జాతీయ రహదారి సిద్ధవటం మండలం కనుమలోపల్లిలో వెలసిన శ్రీ మందగిరి శనేశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి పురస్కరించుకుని శనీశ్వరుడికి శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి.ఉదయం స్వామివారికి గణపతిపూజ, పుణ్యాహవచనం, పాలాభిషేకం తైలాభిషేకం, మంగళహారతి, పూజలు నిర్వహించారు.శనీశ్వరుడికి పూజలు చేస్తే సకల దోషాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అందుకోసం భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు జిల్లా నలుమూలల వచ్చిన భక్తులు వేకువజాము నుంచే స్వామివారిని దర్శించుకుని తైలాభిషేకం పూజలు చేశారు

# సిద్ధవటం లో పోలీస్ కవాతు



సిద్ధవటం ఏప్రిల్ 6 (తరణం విలేఖరి) మండల కేంద్రమైన సిద్ధవటం లో శనివారం రానున్న పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రధాన రహదారిలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు,మండల ఎస్సై పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో కేంద్ర బలగాలచే పోలీస్ కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజుమాట్లాడుతూకడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు కేంద్ర పారా మిలిటరీ బలగాలతో పోలీసుల కవాతును నిర్వహించడం జరిగిందని రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకుని తమ ఇండ్లకు చేరుకోవాలన్నారు ఎక్కడైనా కూడా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా మద్యం డబ్బులు ప్రలోభావాలకు గురి చేస్తే కఠినమైన చర్యలు తప్పవని రానున్న ఎన్నికల్లో మండలంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రజల పూర్తిగా సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సై పెద్ద ఓబన్న స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# వారాహి యాత్రను విజయవంతం చేయండి

## బొడ్డేడ మురళి



(అనకాపల్లి.ఏప్రియల్06, తరణం ప్రతినిధి)స్థానిక జీవీఎంసీ మునిసిపల్ పాత 23వ వార్డులో 80వ వార్డ్ అధ్యక్షులు బిఎస్ఎంకె జోగి నాయుడు 23వ అధ్యక్షులు బొడ్డేడ మురళి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ 7వ తేదీన అనగా ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు రింగ్ రోడ్డు జంక్షన్ వద్దకు వారాహి యాత్ర కోసం విచ్చేస్తున్న సందర్భంగా వారిని మా వార్డు తరుపున స్వాగతం పలకడానికి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు,యువకులు,మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఇంటింటా తిరిగి ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో బుద్ధ ఈశ్వరావు మళ్ళ శ్రీను కోరిబిల్లి పరి సూరిశెట్టి నాగు కాండ్రేగుల రాజు మళ్ళ ఉషా సాగర్ మద్దాల నాగ శివ,యల్లపు సత్యనారాయణ పీలా హరి పెంటకోట రమణ చదరం సంతోష్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఎనిమిది కీ మెసేజెస్ చెప్పాలి.

## డి.ఐ.ఓ.డాక్టర్ ఉషశ్రీ



రాయచోటి ఏప్రిల్06 తరణం ప్రతినిధి లబ్ధిదారులకు 8 కీ మెసేజెస్ తప్పక ఆశాకార్యకర్తలు ఏ. ఎన్. ఎమ్ లు,సి.హెచ్. ఓ లు ,చెప్పాలని అన్నమయ్య జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి (డి.ఐ.. ఓ.)డాక్టర్ ఉషశ్రీ అన్నారు.శనివారం వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం తనిఖీ లో భాగంగా కలికిరి మండలం లోని మెడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని కలికిరి 1 మరియు ఇందిరమ్మ కాలనీ(కలికిరి2) ,నడిమిపల్లి (మర్రికుంట పల్లి) సచివాలయము పరిధిలలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశాకార్యకర్తలు,ఏ. ఎన్. ఎమ్ లు,సి.హెచ్.ఓ లు వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో వచ్చు ప్రతీ లబ్ధిదారులకు 8 కీ మెసేజెస్ గురించి అవగాహన కల్పించాలని సూచించారు. అవి 1.ఏ వ్యాక్సిన్ ఎందుకు ,ఏ వ్యాధి నివారణకు ఇస్తున్నాము 2.వ్యాక్సిన్ వల్ల కలుగు దుష్పరిణామాలు ఏమైనా ఉంటే చెప్పాలి.3.తిరిగి వ్యాక్సిన్ వేసుకోవడానికి ఎప్పుడు,ఎక్కడికి రావాలి.4.వచ్చునపుడు ఎమ్.సి.పి.కార్డ్ తప్పక తెచ్చుకోవాలి.5.చేతుల శుభ్రత 6.పుట్టిన అరగంట లోపే తల్లిపాలు బిడ్డకు పట్టించాలి.7.మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలి.8.ఏ. డి.సిరెంజిస్ తో టీకాలు వేయడం వాటి వల్ల లాభాలు గురించి చెప్పాలి.అదే సమయంలో ఏ. ఈ.ఎఫ్..ఐ. కిట్ తప్పనిసరిగా ఏ. ఎన్. ఎమ్ లు తమ వెంట తీసుకెళ్లాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ చిన్న రెడ్డెప్ప,,హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,సి హెచ్.ఓ లు, ,ఏ. ఎన్.ఎమ్ లు,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# చిల్లకూరు లో పూరిల్లు దగ్ధం..

## భారీ గా ఆస్తి నష్టం..



నెల్లూరు ఏప్రిల్ 6(తరణం బ్యూరో )చిల్లకూరులోని అరుంధతీయ వాడలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబం భారీగా నష్టపోయింది..ఒంటిమీద ఉన్న దుస్తులు మినహా వారికి ఏమీ మిగలేదు.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో కొండేటి శీనయ్య కుటుంబం వీధిన పడింది.చిల్లకూరులోని అరుందతీయ వాడలో నివాసముంటున్న కొండేటి శీనయ్య, కుటుంబ సభ్యులు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి.పూరిల్లు కావడంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో కుటుంబ సభ్యులు పరుగులు తీశారు. మంటలు ఆర్పే క్రమంలో యజమాని శీనయ్యతోపాటు అతని అల్లుడు విజయ కుమార్ లకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని గూడూరులోని ప్రవేటు ఆసుపత్రికి తరలించారు.పూరిల్లు కావడంతో ఇంట్లోని బీరువాలో దాచిన తొమ్మిది సవర్ల బంగారు ఆదరణాలు, నగదు కాలి బూడిదయ్యాయి. వాటితో పాటు వస్తువులన్నీ కూడా కాలిపోవడంతో కుటుంబం వీధిన పడింది. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు. ఈ లోపు అన్నీ వస్తువులు కాలిపోవడంతో కుటుంబ సభ్యులు విలపించారు. అగ్ని ప్రమాదం గురించి శీనయ్య భార్య సంపూర్ణమ్మ మాట్లాడుతూ..15 ఎకరాల్లో వరిపంట సాగు చేశామని, పంట అమ్మగా వచ్చిన 28 లక్షల రూపాయల నగదును ఇంట్లో ఉంచగా.. ఆ మొత్తం కూడా కాలిపోయిందని బోరున విలపించారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ఆమె కోరారు.

# పోటీ చేసే అన్ని స్థానాల్లోనూ బిజెపి విజయం సాధిస్తుంది.

**ఏపీలో ఎన్డిఏ కూటమి అధికారంలోకి వస్తుంది.**
**దేశం లో మూడవ సారి మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది.**
**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఏపి ఇంచార్జి అరుణ్ సింగ్.**
**పేదలకు మేలు చేసేది బిజెపి సంకీర్ణ ప్రభుత్వం మాత్రమే.**
**తాను బిజెపిలోకి రావడం గర్వంగా ఉంది.**
**మాజీ ముఖ్య మంత్రి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.**



మదనపల్లి ఏప్రిల్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ లో పోటీ చేసే అన్ని స్థానాల్లోనూ బిజెపి విజయం సాధించడం తో పాటు ఏపీలో ఎన్డిఏ కూటమి అధికారంలోకి వస్తుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఏపి ఇంచార్జి అరుణ్ సింగ్ ప్రకటించారు. శనివారం మదనపల్లి లో స్థానిక బిజెపి పార్టీ కార్యాలయం నందు జరిగిన బిజెపి పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చంద్రమౌళి, జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ తో కలిసి అరుణ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మదనపల్లి పట్టణంలో పెద్ద ఎత్తున ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ అధ్యక్షతన ద్విచక్ర వాహన ర్యాలీ మదనపల్లి పట్టణ పురవీదులు, ప్రధాన మార్గాల గుండా కొనసాగిస్తు ఐక్యత ను చాటి చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా బిజెపి కొనసాగుతొందన్నారు. కోట్లాదిమంది కార్యకర్తలను కలిగిన ఏకైక పార్టీ, అత్యధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు కలిగిన పార్టీ బిజెపి అన్నారు. నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో మూడవసారి ప్రభుత్వం ఏర్పాటు చేయ బోతొందని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి ప్రభావాన్ని చూపించడంలలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా కేంద్ర విశ్వవిద్యాలయాలు, మెడికల్ కళాశాలలు, హెల్త్ కార్డులు, పేదలకు జన్దన్ బ్యాంక్ అకౌంట్లు, రైతులకు ఆర్థిక సహాయం అదించడం, జాతీయ రహదారుల నిర్మాణం శర వేగంగా కొనసాగుతూ ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మేలు చేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం లో వైఫల్యం చెందిందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని పార్టీ శ్రేణులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 1980లో పురుడు పోసుకున్న బిజెపి 1984లో మొదటిసారి ఎన్నికల్లో పోటీచేసి రెండు స్థానాల్లో గెలిచిందని గుర్తు చేశారు. 1998 లో 388 స్థానాల్లో పోటీ చేసి 26 శాతం ఓటు బ్యాంకుతో 182 స్థానాల్లో గెలిచిందని, 2014 లో 425 స్థానాలలో పోటీ చేసి 282 స్థానాల్లో గెలిచి 31.34 శాతం ఓటు బ్యాంకును దక్కించు కుందన్నారు. గడచిన 30 ఏళ్లలో అన్ని సంకీర్ణ ప్రభుత్వాలే ఉన్నాయని, బిజెపి మాత్రమే అతి పెద్ద ఏకైక పార్టీగా ఆవిర్భవించి 2019 లో 303 సీట్లు విజయం సాధించిందని వివరించారు. 2024 ఎన్నికలలో కేంద్రంలో బిజెపి సంపూర్ణ మెజారిటీ సాధిస్తే పేదల కోసం, పేదల పక్షాన ఏ విధంగా పనిచేస్తుందో ప్రజలకు వివరించి అవగాహన పెంచి, చైతన్య పరచాలని కోరారు. తాను ఏడాది క్రితం బిజెపి పార్టీలో చేరానని నేటికీ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గర్వంగా ఉందని, రాష్ట్రంలో బిజెపి పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ గెలిపించు కోవడానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు కార్యోన్ముకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఎన్నికల బాధ్యులు సురేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్, అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, సురేష్ రాజు, వేణు గోపాల్, పూల మురళి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కొత్త అమావాస్య జాతర ఏర్పాట్లు పరిశీలించిన డీసీ ఎన్ సుజాత

## భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు



(అనకాపల్లి.ఏప్రియల్06, తరణం ప్రతినిధి)ఉత్తరాంధ్ర ఇలవేల్పు,కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవం ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా జరగనుంది.ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.8వ తేదీ కొత్త అమావాస్య,9వ తేదీ ఉగాది పర్వదినాలను పురస్కరించుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.భక్తుల సౌకర్యార్థం తాగునీటి సౌకర్యాలు,క్యూలైన్లు ఏర్పాటు చేశారు.కాగా జాతర సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత శనివారం పరిశీలించారు.పరిశీలించారు. ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. ప్రసాదాల తయారీ కేంద్రాన్ని సందర్శించి ప్రసాదాలను పరిశీలించారు. నాణ్యతను తనిఖీ చేశారు. జాతరను పురస్కరించుకొని ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సిబ్బందికి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్ బండారు ప్రసాద్,దేవస్థానం సిబ్బంది వేగి మురళి తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన, పేదల భవిష్యత్తు జగనన్న కే సాధ్యం.

**రాష్ట్ర ప్రగతిని చూసి ఓటేయండి.**
**విస్తృత ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్.**



మదనపల్లి ఏప్రిల్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సుపరిపాలన, పేదల భవిష్యత్తు జగనన్న కే సాధ్యమని కావున రాష్ట్ర ప్రగతిని చూసి ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, సిస్సార్ అహమ్మద్ ల ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి కోరారు. శనివారం మండలం లోని చీకిల బైలు మరియు వేంపల్లి గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు ప్రచారం కొనసాగించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని కరపత్రాలను పంచిపెట్టి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న ప్రభుత్వానికి అండగా నిలిచి, ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపాలని కోరారు. గత ఐదు సంవత్సరాలనుండి జగనన్న పాలనలో పేద మధ్యతరగతి కుటుంబాలకు కుల మత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని గుర్తు చేశారు. నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామీణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రగతికి, పేదల సంక్షేమానికి, యువత కు మేలు జరగాలంటే తిరిగి జగనన్నే రావాలి, మిథున్ రెడ్డి గెలవాలని అభ్యర్థించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వస్తేనే ఇంటింటికి పెన్షన్లు అందించడం జరుగు తుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా యధావిధిగా సంక్షేమ పథకాలు కొనసాగుతాయిన్నారు. నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన అన్ని పథకాలను అమలు చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి అని జగనన్న సారథ్యంలో రాష్ట్రాన్ని ప్రగతి పదం లో నడిపించడానికి వైఎస్ఆర్సిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైకాపా మాత్రమే నిజాయితీగా పేదల పక్షపాతిగా అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వీస్తున్న ఫ్యాన్ గాలిని ఎవరు అడ్డుకోలేరని, సంక్షేమ, అభివృద్ధి పథకాలే ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకు వస్తాయన్నారు. యువ నేత శశాంక్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి దిక్సూచి గా జగన్మోహన్ రెడ్డి పాలన సాగిందని, దింతో దేశం యావత్తు రాష్ట్రం వైపు చూసేలా చేసిన వ్యక్తి ముఖ్య మంత్రి అని కొనియాడారు. పరిపాలనను ప్రజల ముంగిటకు చేర్చిన నాయకురిని తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు జెన్నే రాజేంద్రనాయుడు, చిప్పిలి జగన్నాథరెడ్డి, సర్పంచ్ శరత్ రెడ్డి మరియు వైకాపా నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి విశ్వేశ్వర్రెడ్డిని గెలిపించాలని కోరిన..కొండ సంగీత రెడ్డి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బొటానికల్ గార్డెన్ లో మార్నింగ్ వాకేర్స్ తోకలిసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని వారి సతీమణి కొండా సంగీతరెడ్డి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ కంటె స్టెంట్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ తో కలిసి వాకేర్స్ లను కోరారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా లింగంపల్లి డివిజన్ బొటానికల్ గార్డెన్ లో ఉదయంపూట వాకింగ్ చేస్తున్న స్థానిక వాకర్స్ తో ఆప్యాయంగా పలకరిస్తూ, పరిచయం చేసుకుంటూ, జరగబోయే ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సౌమ్యుడు, పేదవారిని ఆదుకునే మనసున్న వాడు కొండా విశ్వేశ్వర్రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించవలసిందిగా కొండాసతీమణి సంగీత రెడ్డి వాకర్స్ ని కోరారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ..చదువుకున్న వారు, విజ్ఞులు మీకంతా నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ, దేశ భద్రత కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు మీకు చెప్ప నవసరం లేదని తెలుపుతూ ఈసారి మీ ఓటు భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు పై ఓటు వేసి భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించి నట్లయితే మనకున్నసమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి



మార్గంచూపుతామని వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, సంతోష్, శ్రీశైలం యాదవ్, రవి నాయక్, ప్రసాద్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన బొల్లంపల్లి విజయ్ భాస్కర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం స్వాతంత్ర్య సమరయోధుడిగా సంఘసంస్కర్తగా, తన పరిపాలన దక్షతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధుడికి ఇదే మా నమస్సుమాంజలి అని తెలియజేసిన కాంగ్రెస్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిసిసి జనరల్ సెక్రెటరీ కొమరగోని సురేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ లీడర్లు గంగారం సంగారెడ్డి, అశిల శివ, కె లక్ష్మీనారాయణ, జామల్ పూర్ సాయినాథ్, సాయి, వెంకట, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ మైనారిటీ ఎన్నికల అబ్జర్వర్ గా షబ్బీర్ పాష

ఖానాపూర్ ఏప్రిల్ 6(తరణం బ్యూరో)పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ మైనారిటీ శాఖ ఇంచార్జ్ గా కాంగ్రెస్ పార్టీ షబ్బీర్ పాషా ను నియమించారు ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు షబ్బీర్ పాషాను నియమించినట్లు ఏ ఐ సి సి మైనారిటీ డిపార్ట్ మెంట్ ఛైర్మెన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘరి మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ తెలంగాణ మైనార్టీ ఇంచార్జ్ ఫర్హాన్ అజ్మీ నుంచి ఉత్తర్వులు జారీ చేశారుఈ సందర్భంగా షబ్బీర్ పాషా మాట్లాడుతూతనపై నమ్మకంతో ఖానాపూర్ నియోజకవర్గ మైనారిటీ విభాగ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే వెడ్మాబొజ్జు పటేల్, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ శాఖ అధ్యక్షులు. ఖానాపూర్ నియోజకవర్గ సమన్వయకర్త సత్తు మల్లేష్ అదిలాబాద్ పార్లమెంట్ మైనార్టీ విభాగ ఇంచార్జ్ జూనైద్ మెమైన్ ,ఎం.ఏ లతీఫ్ పార్లమెంటరీ కో ఇంచార్జి లకుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మైనారిటీలను ఏకం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.. నియోజకవర్గ మైనార్టీ శాఖ ఇన్చార్జి గా షబ్బీర్ పాషా నియామకం పట్ల మున్సిపల్ ఛైర్మెన్ రాజుర సత్యం తో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



డి.దయనంద్,మైనార్టీ మండల అధ్యక్షులు సలీం ఖాన్ తో పాటు షౌకత్ పాషా సయ్యద్ ఆయుబ్ తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు..

# ఖానాపూర్ లో బి అర్ ఎస్ దీక్ష

## నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్



ఖానాపూర్ ఏప్రిల్ 6(తరణం బ్యూరో)బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో ఇన్చార్జి జాన్సన్ నాయక్ అధ్వర్యంలో దీక్ష చేశారుపంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని, ఈ యాసంగి సీజన్ కుధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులకు మద్దతుగా ఫారెస్ట్ కార్యాలయం వద్ద చేరారు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు రైతులుకలిసి రైతు నిరసన దీక్ష చేయడం జరిగింది ఇందులో రాజ గంగన్న బి సి రాజన్న రమేశ్‌రాథోడ్ రాము నాయక్ కొక్కుల ప్రదీప్ , గజెందర్ రాజారెడ్డి గౌరికర్రాజ్ తదితరులు పాల్గొన్నారు

# కేబుల్ బ్రిడ్జి పై సెల్ఫీతో వ్యక్తి మృతి.

## .సెల్ఫీలు నిషేధం సీఐ

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (తరణం ప్రతినిధి): ట్రాఫిక్ రద్దీగా ఉండే కేబుల్ బ్రిడ్జిపై సెల్ఫీలు దిగడం ప్రాణాంతకంగా మారుతుంది, ఇందుకోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇవ్వడం లేదు, ఫలితంగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయి, కేబుల్ బ్రిడ్జిపై అర్ధరాత్రి జరిగిన ఘటనలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయ, మాదాపూర్ పోలిస్ స్టేషన్ పరిధిలో రాత్రి 12.30 గంట సమయంలో మాదాపూర్ కేబుల్ బ్రిడ్జిపై ఈ ఘటన జరిగింది. హిట్ అండ్ రన్ ఘటన సర్వత్రా ఆందోళన కలిగిస్తున్నాయి, కేబుల్ బ్రిడ్జి పై ఫోటోలు దిగుతున్న ఇద్దరు యువకులు అనిల్, అజయ్ లను వేగంగా వచ్చిన ఇన్నోవా కారు ఢీకొట్టింది, అనిల్ శరీరం పై నుంచి కారు దూసుకు పోయింది, మరో వ్యక్తి అజయ్ స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనలో అనిల్ ను పోలీస్ వాహణంలోనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు, ప్రమాదానికి కారణమైన ఇన్నోవా కారు నెంబర్ ఏపీ28 డివి 7999 ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారు యజమాని వెంకట్ రెడ్డి వద్ద కారు తీసుకొని నడిపించిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం తాగి వాహనం నడిపించారా లేదా రక్త నమూనాలు పరీక్షించిన తర్వాతే తెలుస్తుందని ఇన్స్ పెక్టర్ మల్లేష్ తెలిపారు. కేబుల్ బ్రిడ్జి పై సెల్ఫీలు నిషేధించినట్లు ఇన్స్ పెక్టర్ మల్లేష్ చెప్పారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కేబుల్ బ్రిడ్జి వంతెన పై నడిరోడ్డు మీద వాహనాలు నిలిపి ఉంచడం, సెల్ఫీలు దిగడం



పూర్తిగా నిషేదించాం. ఇందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బ్రిడ్జి వంతెనకు ఇరువైపులా ఉన్న గోడ ఎత్తు పెంచాలని జిహెచ్ఎంసి అధికారులకు కోరామన్నారు. ఎత్తు పెంచడం వలన బ్రిడ్జి పైనుంచి దూకి ఆత్మహత్యలు నివారించడంతో పాటు సెల్ఫీలు తీసుకునే సమస్య తీరుతుందని అన్నారు. మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి ఆత్మహత్యలకు కేంద్రంగా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక చర్యలు చేపడతామని ఇన్స్ పెక్టర్ వివరించారు.

# ఖానాపూర్ లో బి జే పీ అవిర్భవ దినోత్సవం



ఖానాపూర్ ఏప్రిల్ 6(తరణం బ్యూరో)భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఖానాపూర్ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్ ఆధ్వర్యంలో తెలగాణ చౌక్ లో జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,బీజేపీ సీనియర్ నాయకులు అజ్మీరా హరి నాయక్,హాజరై ,రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు టిఫిన్ బైటాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.పట్టణంలోని అన్నీ బూత్ లలో టిఫిన్ బైటెక్ కార్యక్రమాన్ని పట్టణ ప్రధాన కార్యదర్శులు దాసరి శ్రీనివాస్,కొండవెని రమేష్ లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధాదే మల్లయ్య మంత్రరాజం సురేష్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జారపు రాజేశ్వర్ నల్ల రవీందర్ రెడ్డి మట్టేరి రాజ శేఖర్ న్యాయ వాది అనిల్ రావ్ మామిడాల సుధాకర్ కంతి లింబాద్రి బోదాసు నరసయ్య శేఖర్ చుక్క బోట్ల శంకర్ మోర్చా అధ్యక్షులు మూదం రాము కీర్తి మనోజ్ సయ్యద్ రుస్తుం సందుపట్ల శ్రావణ్ భూత్ అధ్యక్షులు పరమేశ్వర్ గౌడ్ గోపాల్ రెడ్డి అన్నపేన్న రాజశేఖర్ కొండవేని సంతోష్ దాని పెల్లి సుధాకర్ రాగం గణేష్ సోమారపు సాయన్న మాదాసు మురళి ఎడ్ల రాజేశ్వర్ బొప్పారం రాజు గోనె సుధాకర్ చిరంజీవి నల్లూరి శ్రీధర్ ఐటీ సెల్ తదితరులు పాల్గొన్నారు

# కమిటీల ద్వారానే విద్యా వ్యవస్థ బలోపేతం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నిర్మల్ ఏప్రిల్ 6(తరణం బ్యూరో) అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు, చేపట్టనున్న పనులపై నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని 672 పాఠశాలలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. ప్రతి పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, త్రాగునీరు, విద్యుత్ సదుపాయం, విద్యుత్ బిల్లు తగ్గించుటకు సౌర పలకాల ఏర్పాటు వంటి వాటిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా తీర్మాణాలు చేసి పనులను చేపట్టాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాలలో మహిళా సమాఖ్య అధ్యక్షులు, పట్టణాలలో పట్టణ సమాఖ్య అధ్యక్షులు చైర్మన్ గా ఉంటారని తెలిపారు. ప్రతి కమిటీ పేరు మీద బ్యాంక్ ఖాతా తెరవాలని సూచించారు. బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించడం, అవసరమైన వసతుల కల్పన కు ప్రణాళికలు తయారు చేయడం, రోజువారీ హాజరు సమీక్ష, మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, ఆర్థిక వనరులను సక్రమంగా వినియోగించేలా చూడడం, వంటి పనులపై సృష్టి సారించాలన్నారు. పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణానికి గ్రామీణ ప్రాంతాలలో ఈజీఎస్ కింద, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీలా ఆధ్వర్యంలో చేపట్టాలని అన్నారు. చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలను పాటించి పూర్తి చేయాలనీ సూచించారు. పనుల ప్రారంభానికి ముందు, తర్వాత నివేదికలతో పాటు ఫోటోలను సమర్పించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధిలో ఏ ఎల్ ఎఫ్ మరియు



ఎస్ హెచ్ జి సభ్యులను భాగస్వాములు గా చేసి గుణాత్మక విద్య లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, సిపిఓ బాబురావ్, జడ్పి సిఈఓ గోవింద్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు అశోక్ కుమార్, శంకరయ్య, సంతోష్, ఎంపిడిఓ లు, ఎంఈఓ లు, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకపు సిసి రోడ్లకు అధికారులే బాధ్యత వహించాలి... ఎల్ ఆర్ ఉపాలి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.

ఖానాపూర్ ఏప్రిల్ 6(తరణం బ్యూరో)ఖానాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వేసిన సిసి రోడ్లు నాణ్యతాయుతంగా లేవని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ ఆర్ ఉపాలి ఒక ప్రకటనలో ఆరోపించారు కాంట్రాక్టర్లు నాణ్యత యుతంగా నిర్మించకపోవడానికి సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే కారణం అన్నారు. సిమెంటు, ఇసుక, కంకర్ తగిన పాళ్లలో కల్పడం లేదని అన్నారు. నాసిరకం కంకర, నాసిరకం ఇసుకను వాడుతున్నారని, సిమెంటు తక్కువ కలుపుతున్నారని అన్నారు. నిర్మించిన సిమెంట్ రోడ్లకు ప్రతిరోజు నీరు పట్టకపోవడంతో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. సిమెంటు రోడ్లకు ఇరువైపులా మొరం పోయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొరం పోయించకపోవడంతో వాహన దారులు, పాదచారులు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ఏఈ కి ఎన్నిసార్లు ఫోన్ చేసినా, స్వయంగా కలిసినా పట్టించుకోలేదని ఆయన అన్నారు. మండలంలో జరిగిన నాసిరకపు పనులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.

07.04_Thur-Tharanam 1-8.qxd 4/6/2024 8:29 PM Page 6



# మదనపల్లి పట్టణం మరియు గ్రామ పంచాయతీ ల్లో టిడిపి ఎన్నికల ప్రచారం.





### పట్టణ ఉపాధ్యక్షులు యర్ర బల్లి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా.

### అడుగడుగునా ఘణ స్వాగతం పలికిన ప్రజలు.

మదనపల్లి ఏప్రిల్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం 1వ వార్డు లో టిడిపి ఎన్నికల ప్రచారం వార్డు ప్రజల ఆదరాభిమానాల మధ్య ముందుకు సాగింది. శనివారం బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యేఅభ్యర్థి షాజహాన్ భాషా కు అనప గుట్ట ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక ప్రజల ను నేరుగా కలుసుకుంటూ, సమస్యలు తెలుసుకొంటు సూపర్ సిక్స్ పథకాల వివరిస్తూ కరపత్రాలు అందించి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆశీర్వదించి శాసనసభకు పంపిస్తే ఒకటవ వార్డులోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే ఒకటో వార్డు లో పేద ప్రజల నివాసం ఉన్న ప్రాంతాలలో తిష్ట వేసిన సమస్యలను ఆరా తీశారు. జీవనోపాధి కోసం సుదీర్ఘ ప్రాంతాల నుంచి వలసలు వచ్చి ఇక్కడ స్థిరపడిన పేద ప్రజలకు త్వరలో అధికారం లోకి వచ్చే ఉమ్మడి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తుందన్నారు. అదే విధంగా టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు, రెండవ వార్డ్ ఇంచార్జ్, క్లస్టర్ ఇంచార్జ్ యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి ఇంటికి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా వెళ్లారు. సందర్భంగా ఆయనకు పూలమాల దుశ్యాలువ తో యర్రబల్లి స్వాగతం పలికారు. యర్రబల్లి వెంకటరమణారెడ్డి తెలుగుదేశం పార్టీకి వీర విధేయుడుగా నిస్వార్థంగా సేవలు అందిస్తూ ఉ ఒడడంపై అభినందిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి పూర్తి సహకారాన్ని అందించాలని షాజహాన్ బాషా కోరారు. పార్టీ ఆదేశాల మేరకు తమ సహకారం కొనసాగు తుందని యర్రబల్లి పేర్కొన్నారు. అదే విధంగా మండలంలోని పొన్నూటి పాలెం గ్రామ పంచాయతీలో పిచ్చలవాండ్లపల్లి, సవరం వారి పల్లెలో, కోళ్ల బైలు పంచాయతీ లో దిగువ మిట్టా మఠ్రి, ఎగువ మిట్టా మఠ్రి గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై కష్ట సుఖాలను తెలుసుకుంటూ ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల తరఫున తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను నియోజకవర్గం లోని అన్ని గ్రామాల అభివృద్ధికి పేదల పక్షాన చట్టసభలో గలమెత్తి సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి సేవలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు మల్లికార్జున నాయుడు, ఎస్ ఏ మస్తాన్, నవీన్ చౌదరి, డాన్స్ రెడ్డెప్ప, ఆంజనేయులు,నీలకంఠ, మహబూబ్ ఖాన్, ప్రభాకర్, మరియు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి ,నర్సరీలను సందర్శించిన ఎంపీ ఓ రత్నాకర్ రావు




ఖానాపూర్ (పెంబి) ఎప్రిల్ 6(తరణం బ్యూరో)నిర్మల్ జిల్లా పెంబి గిరిజన మండలంలోని పాలగుడా ,రామ్ నగర్ గ్రామపంచాయతీలో గల ప్రకృతి పల్లె వనాలు నర్సరీ లతోపాటు గ్రామపంచాయతీ రోడ్లను పెంభి మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో నర్సారీలతో పాటు పల్లె ప్రకృతి వనాల్లో నీటిని సరాపర చేయాలన్నారు అలాగే గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా బోరుబావుల్ని మరమ్మతులు చేయించి ప్రజలకు త్రాగునీరు అందించాలని ఆదేశించారు

## వాహన తనిఖీల్లో అదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు వాహనం



అదిలాబాద్ ఏప్రిల్ 6(తరణం బ్యూరో)ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇచ్చోడ రోడ్డు వద్ద పోలీసులు లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు.ఇందులో భాగంగా స్థానిక ఇచ్చోడ వైపు వెళ్తున్న బిజెపి ఎంపీ సోయం బాపూరావు వాహనాన్ని సైతం తనిఖీ చేశారు. వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేయగా ఎం పి బాపురావు తనిఖీల సమయంలో ఒపికగా సహకరించడం విశేషమని పోలీసులు హర్షం వ్యక్తం చేశారు

## జన జాతరకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



ఖానాపూర్ ఏప్రిల్ 6(తరణం.బ్యూరో)రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న పార్లమెంట్ ఎన్నికల దృశ్య హైదరాబాద్ నగరంలోని తుక్కుగూడలో శనివారం నిర్వహించనున్న జన జాతర కార్యక్రమానికి నిర్మల్ జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు రాష్ట్రంలో ఇదివరకే ఇచ్చిన ఆరు హామీలను పూర్తి చేయడంతో పాటు దేశవ్యాప్తంగా పాంచ్ పచ్చీసు న్యాయపత్కాలను ఆవిష్కరించ నున్న దృశ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఐసిసి ఆది నాయకులు జాతీయ అధ్యక్షులు కార్గే ప్రియాంక గాంధీ రాహుల్ గాంధీ తదితరులు పాల్గొనున్నారు ఈ సభ విజయవంతానికి ఖానాపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు బయలుదేరారు ఇందులో నాయకులు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిషోర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు దయానంద్ నిమ్మల రమేష్ ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ రాజు రా సత్యం కావాలి సంతోష్ మాజీ సర్పంచ్ నేరల సత్యనారాయణ పుప్పాల శంకర్ మధిర సత్యనారాయణ జంగిల్ శంకర్ తోట సత్యం గొర్రె గంగాధర్ శెట్టి శ్యామ్ రావు లక్ష్మీకాంతం శేషాద్రి బిక్కి రాజన్న లక్ష్మీ నర్సయ్య కొండా నారాయణా తదితరులు ఉన్నారు

## మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ముఖ్యమంత్రి

### రాజంపేట పార్లమెంట్ ఎన్ డి ఏ ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి



అన్నమయ్య ఏప్రిల్ 6( తరణం బ్యూరో) అన్నమయ్యజిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డు లోని సుగవాసి నివాసంలోశనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , బీజేపీ పార్టీ జాతీయ నాయకులు బీజేపీ-టిడిపి-జనసేన ఉమ్మడి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాయచోటిలో జరిగే ఆత్మీయ సమావేశానికి విచ్చేసి రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి రాయచోటి మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ సుగవాసి పాలకొండరాయుడు ని మర్యాద పూర్వకంగా కలవాడనికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుగవాసి పాలకొండరాయుడుతగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాయచోటి టిడిపి అసెంబ్లీ అభ్యర్థిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హాజీ బేపారి బషీర్ ఖాన్ అదేసానుసారం రాయచోటి పట్టణం లో సుమారు వెయ్యి మందికి పైగా కుల మతాలకతీతంగా బట్టలు పంపిణి...



### ప్రతి ఒక్కరు సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలన్నదే తమ ఆశయం...
### పేదలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం...
### అన్నమయ్య జిల్లా వైసిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహ్మద్ ఖాన్...

అన్నమయ్య ఏప్రిల్ 6 (తరణం బ్యూరో)రంజాన్ పండుగ క్రమశిక్షణను,దాతృత్వాన్ని,ధార్మిక చింతనను ప్రజలకు భోదిస్తుందని అటువంటి పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలన్న ఆశయంతో ప్రతీ ఏడాది తమ తండ్రి హాజీ బేపారి బషీర్ ఖాన్ అదేసాను సారం కుల మతలాకతీతంగా 1000 మందికి పైగా బట్టలు పంపిణి చేసినట్లు అయన కుమారుడు ,అన్నమయ్య జిల్లా వైకాప విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ తెలియజేశారు.ముందుగా తమ నివాసం వద్ద అయన కుమారుడు,కుమార్తె చేతుల మీదగా పంపణి చేశారు.అనంతరం జీనత్ మస్జిద్ తో పాటు ఈద్గా సమీపంలో కోనేటి గడ్డ ,ప్రభుత్వ ఆసుపత్రి లో పని చేస్తున్న సానిటేషన్,ఇతర సిబ్బందికి పంపిణి చేశారు .మగవారికి ఆడవారికి కావాల్సిన బట్టలను వారు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మా కుటుంబం రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రతీ ఏడాది కుడా పండుగా లాగా బట్టలు పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు .మేము సంపాదించే దాంట్లో పేదలకు సేవ చేయడంలో మాకు ఎంతో సంతృప్తి కలుగుతుందన్నారు.ఎంతో మంది పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికీ తమ వంతు గా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రంజాన్ నెలలో (జకాత్ )దాన ధర్మాలు చేయాలనీ ఖురాన్ చెబుతుందన్నారు.మనం సంపాదించిన దాంట్లో కొంత పేదలకు దానం చేయాలన్నది జకాత్ నిర్వచనం అన్నారు . తమ కుటుంబ సభ్యులు ఆనందంగా పండుగను జరుపుకునేందుకు బట్టలు పంపిణి చేసిన వారి కి వారి కుటుంబ సభ్యులకు ఆ అల్లా ఆస్సిసులు ఎల్లా వేళలా కలగాలని భవిష్యత్తులో ఎటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగించేలా ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నామన్నారు .ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి రాయచోటి యువజన విభాగం జనరల్ సెక్రెటరీ బేపారి జబిబుల్లా ఖాన్,అర్షద్ ఖాన్ ,కైజర్ ,తదితర మైనార్టీ నేతలు పాల్గొన్నారు...

## ప్రభుత్వ పురుషుల కళాశాలలో జిల్లాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు శిక్షణాకార్యక్రమం




### -01.04.2024 సోమవారం నుండి ప్రారంభమై 06.04.2024 శనివారం ముగించడమైనది.

### -కళాశాల ప్రిన్సిపాల్ జి.రవీంద్రనాథ్.

కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -06-(తరణం విలేఖరి)-ప్రభుత్వ పురుషుల కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో కడప , అన్నమయ్య , నంద్యాల జిల్లాలకు సంభందించిన ప్రభుత్వ డిగ్రీకళాశాలల అధ్యాపకులకు శిక్షణాకార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, సదరు కార్యక్రమం 01.04.2024 సోమవారం నుండి ప్రారంభమై 06.04.2024 శనివారం ముగించడమైనదని కళాశాల ప్రిన్సిపాల్ జి.రవీంద్రనాథ్ తెలియజేశారు. కార్యక్రమ ప్రారంభోత్సవ సమావేశంలో ప్రధానఅతిథిగా హాజరైన కళాశాల విద్యాశాఖ కమీషనర్ పోలా భాస్కర్ అధ్యాపకులకు సూచనలు అందిస్తూ, విద్యార్థులంతా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, పోటీ ప్రపంచంలో కొత్తఅవకాశాలను పొందేలాగా బోధనలో మార్పులు చేసినట్లు, దాన్ని అధ్యాపకులు విద్యార్థులకు చేరేలా బోధనచెయ్యాలని అన్నారు. ఈ సమావేశానికి కళాశాల ప్రధానాచార్యులు జి.రవీంద్రనాథ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి కో-ఆర్డినేటర్ గా తెలుగు శాఖాధిపతి సుందరేశ్వర రావు, బోధనాంశ నిపుణులుగా ఐ.నాగేశ్వర రెడ్డి, కే.గుర్రప్ప (చరిత్ర), జి.చెంచు బాబు (రాజనీతి శాస్త్రం) వ్యవహరించారు. సాంకేతిక సహాయకులుగా జె కె సి మెంటార్లు సారథి, మంజుల, విశ్వనాథ నాయక్ లు వ్యవహరించారు.

## అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయాలి




### -ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని పాఠశాల ఆర్జెడి రాఘవరెడ్డికి పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాద్ యాదవ్ వినతి.

కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -06-(తరణం విలేఖరి)-ఉమ్మడిజిల్లాలో కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు అక్రమఅడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఆయాపాఠశాలలను ఆకస్మికతనిఖీ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం పిడియస్ యు జిల్లాకార్యదర్శి జి. శ్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి రాఘవరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడిజిల్లాలో కడపనగరం,ప్రొద్దుటూరు, రాయచోటి, మదనపల్లె,రాజంపేట ప్రాంతాలలోని కార్పొరేట్ నారాయణ, శ్రీ చైతన్య,భాష్యం, పాఠశాలలో అక్రమఅడ్మిషన్లు చేసుకుంటున్నారని,ప్రస్తుతం విద్యార్థి అడ్మిషన్ పొందితే రాయితీ ఉంటుందని చెబుతున్నారని, జూన్ నెలలోచేరితే మరోరకంగా ఫీజులు అదనంగా ఉంటాయని ఇలా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసగిస్తూ పిఆర్వోలచేత ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఆయా కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు అక్రమ అడ్మిన్స్ చేయడంవల్ల ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, కావున కార్పొరేట్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీచేసి, వాటిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నగర నాయకులు మనోజ్,విగ్నేష్ మొదలగువారు పాల్గొన్నారు.

07.04_Thur-Tharanam 1-8.qxd 4/6/2024 8:29 PM Page 7



# పేదలకు రంజాన్ తుఫా చీరలు పంపిణి..

## టీడీపీ మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ ముక్తార్



నెల్లూరు ఏప్రిల్ 6(తరణం బ్యూరో )రాపూరు మండల టిడిపి మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్ అధ్వర్యంలో ఆయన ఇంటి వద్ద రంజాన్ తోఫా కార్యక్రమం జరిగింది.రంజాన్ సందర్భంగా పేదలకు రంజాన్ తోఫాతో దుస్తులు పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్మంలో హైదరాబాద్ లైటింగ్స్ అధినేత ముక్తార్ సోదరులు రియాజ్ బాషా,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేసాపురం గ్రామంలో జెడ్ పి మాజీ చైర్మన్ దేవనాధ రెడ్డితో కలసి శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం.



రాయచోటి ఏప్రిల్06 తరణం ప్రతినిధి జగనన్న పాలనలో అందిన సంక్షేమం జరిగిన అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో తిరిగి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందామంటూ స్థానికులు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,జడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి లకు ఆత్మీయ స్వాగతాలు పలుకుతున్నారు. జగన్ తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం చిన్నమండెం మండలం కేసాపురం గ్రామంలో ఉదయం 6 గంటలకే జెడ్ పి మాజీ చైర్మన్ దేవనాధరెడ్డి తో కలిసి శ్రీకాంత్ రెడ్డి ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. భారీ జనసందోహం వెంటరాగా వారి ఆత్మీయ ప్రేమానురాగాల మధ్య.. కార్యకర్తల ఉత్సాహాలతో కేసాపురం గ్రామంలో శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.రెడ్డివారిపల్లె హరిజనవాడ, రెడ్డివారిపల్లె, సద్దల గుట్టపల్లె, కేసాపురం హరిజనవాడ లలో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు .జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంను వివరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లను మరోమారు ఆశీర్వదించాలని,ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రీకాంత్ రెడ్డి ఇంటింటా అభ్యర్థించాదళితుల మనోభావాలను దెబ్బతీసిన చంద్రబాబు.ఎంఎల్ఏ ఎదుట గుర్తుచేసిన రెడ్డివారిపల్లె హరిజన వాడ, కేసాపురం హరిజన వాడల ప్రజలువైఎస్ఆర్ హయంలోనూ, జగన్ హయాంలోనూ తమ జీవితాలలో మార్పులు వచ్చాయి.

# రాజ్యాంగబద్దంగా - ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలుజరపాలి

**-సీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం.**
**-జీవో నెంబర్ 365 ద్వారా 100 సీమ సాగు నీటి ప్రాజెక్టులను జగన్ రద్దుచేయడం దారుణం.**
**-ఫెడరల్ వ్యవస్థకుభిన్నంగా రాష్ట్రాల హక్కులను హరిస్తున్న కేంద్రం. -వ్యవస్థలను నిర్వీర్యంచేస్తూ ప్రతిపక్షాల గొంతునొక్కేస్తున్నారు.**
**-కుల మత విద్వేషాల తో బిజెపి ఎన్నికలను నిర్వహిస్తోంది.**
**-శివ ప్రాజెక్ట అభివృద్ధి కోసం 50 వేల కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ రాబోయే ప్రభుత్వం కేటాయించాలి.**
**-సీమ అభివృద్ధి కోసం ప్రభుత్వం 2014 లో ప్రకటించిన 50 అభివృద్ధి పథకాలను పూర్తి చేయాలి.**
**-ఓ.పి.డి.ఆర్. రాష్ట్రకమిటీ డిమాండ్.**




కడప, చిన్న చౌక్,6 ఏప్రిల్-06-(తరణం విలేఖరి)-దేశంలో ఎన్నికలప్రక్రియ ఎన్నికల కమిషన్ ద్వారా రాజ్యాంగబద్ధంగా జరగనీయకుండా ప్రతిపక్షాలపైన, రాష్ట్ర ప్రభుత్వాలపైన కేంద్రప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించి దాడులు చేస్తుండడాన్ని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణసంస్థ రాష్ట్రకమిటీ తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణసంస్థ రాష్ట్రకమిటీ సమావేశాలు కడపనగరం హరితహోటల్లో శుక్ర, శనివారాలలో రెండు రోజులపాటు జరిగాయి. ఈ సమావేశానికి ఓ. పి. డి.ఆర్.రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సీనియర్ న్యాయవాది ఆర్. రామ్ కుమార్ మాట్లాడుతూ 2024లో జరగబోతున్న ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగనీయకుండా బిజెపి ప్రభుత్వం అనేకరూపాలలో ఎన్నికల వ్యవస్థలను, ఇతర రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల బాండ్లరూపంలో ఆరువేల కోట్ల రూపాయలకు పైబడి అక్రమంగా సేకరించి ఫెడరల్ వ్యవస్థకు భిన్నంగా రాష్ట్రప్రభుత్వాలను, ప్రతిపక్షాలను అణచివేసే పద్ధతిలో ముందుకు పోతుండడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతూ అదనంగా ధనబలాన్ని ఉపయోగిస్తూ బిజెపి పార్టీ ప్రజల ఓటు హక్కుపై దాడిచేస్తున్నట్లు న్యాయవాది రామకుమార్ విమర్శించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర విభజనచట్టం 2014 లోని అన్ని అంశాలు అమలుకై తమతమ విధానాలను రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు తమవైఖరిని స్పష్టంచేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీమలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు అన్నిటినీ పూర్తి చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలమైనట్లు ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాబోయే రాష్ట్రప్రభుత్వం 50 వేల కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఆర్థిక సంక్షోభదిశలో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రఅభివృద్ధికి ప్రజల సంక్షేమానికి రాష్ట్రంలో ఎన్నికల్లో పాల్గొంటున్న పార్టీలన్నీ కూడా తమ కార్యాచరణను స్పష్టంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర సహాయకార్యదర్శి టి. ఈశ్వర్, జి సంగీతరావు, శివారెడ్డి, ఆమెన్ పీరా, కరుణాకర్ రావు నరసింహులు, కే. ఉపేంద్ర ,ఎస్ నారాయణమ్మ పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలు వంచనకు,విశ్వసనీయతకు మధ్య జరుగుతున్న ఎన్నికలు

**వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి..**
**అనకాపల్లిలో వైసిపి విస్తృతస్థాయి సమావేశం..**
**పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం.**




(అనకాపల్లి.ఏప్రియల్06, తరణం ప్రతినిధి)విప్లవాత్మక సంస్కరణలు, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న పెంటకోట కన్వెన్షన్ సమావేశ మందిరములో శనివారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అధ్యక్షతన పార్టీ నేతల విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుబ్బారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలు వంచనకు, విశ్వసనీయతకు మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. ఈ ఎన్నికల్లో విశ్వసనీయతే ధ్యేయంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు.కాగా గడిచిన దాదాపు 5 సంవత్సరాల పాలనలో ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా ప్రతి ఇంటికి,ప్రతి గ్రామానికి, నియోజకవర్గానికి,జిల్లాకు, రాష్ట్రానికి చేసిన మంచిని మరింత ప్రభావవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలిపారు. ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు.అనకాపల్లి పార్లమెంటు సభ్యునిగా పోటీ చేస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడును,అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావంతుడు, యువకుడు అయిన మలసాల భరత్ కుమార్ లను సభాముఖంగా ప్రజలకు పరిచయం చేశారు.ఈ ఆత్మీయ సమావేశానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది.రానున్న ఎన్నికల్లో అనగా మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తమ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థిగా బూడి ముత్యాల నాయుడును,అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా మలసాల భరత్ కుమార్ ను,అలాగే పార్లమెంటు పరిధిలో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సుబ్బారెడ్డి విజ్ఞప్తికి పార్టీ శ్రేణుల నుంచి సానుకూల స్పందన వ్యక్తం అయింది. తామంతా వైసీపీ అభ్యర్థుల గెలుపు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు గుడివాడ అమర్నాద్,కన్నబాబు రాజు, కరణం ధర్మశ్రీ,పెట్ల ఉమాశంకర్ గణేష్,అదీప్ రాజ్,కంబాల జోగులు,ఈర్లే అనురాధ తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతియుతమైన వాతావరణంలో స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికలకు కృషిచేయాలి

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్**
**జిల్లావ్యాప్తంగా నగదు, బంగారు, వెండి, మద్యం, గంజాయి, వస్తువుల రవాణాలపై డేగ కన్నుతో పరిశీలన**
**జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు**



అన్నమయ్య ఏప్రిల్ 6( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లాలో శాంతియుతమైన వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాత ఎన్నికలకు కృషి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పీ కృష్ణారావు, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన ఫామ్స్ పరిష్కారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, నియమావళిని అతిక్రమించిన వారిపై తీసుకున్న చర్యలు, సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్, తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు పై గ్రీవెన్స్ కమిటీ ద్వారా తీసుకున్న చర్యలపై జిల్లా ఎన్నికల అధికారులతో, అలాగే అంతర రాష్ట్ర, జిల్లా చెక్పోస్టుల వద్ద తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు ఇతర వస్తువులు, ఎలక్షన్స్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం అమలలో పట్టుబడిన నగదు, మద్యం, గంజాయి, వస్తువులు, మోడల్ కోడ్ ఎన్ఫోర్స్ మెంట్ స్టేటస్, ప్రివెంటివ్ యాక్షన్స్, అవసరమైన భద్రతా బలగాల సంఖ్య, ఎక్స్ సర్వీస్ మెన్, ఎక్సైజ్, ఫారెస్ట్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ఇతరుల అందుబాటు తదితర అంశాలలో జిల్లా ఎస్పీలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.... సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ సమీపిస్తున్నందున ఎన్నికల సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ 15వ తేదీ లోపు పెండింగ్ ఫామ్స్ ను పరిష్కరించాలన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో పటిష్టంగా అమలు పరచాలని, సి విజిల్ ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగును మరొకసారి పరిశీలించి పక్కాగా నివేదిక రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపాల్సిన నివేదికలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పక్కాగా రూపొందించి ప్రతిరోజు క్రమం తప్పకుండా పంపించాలని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా నగదు, బంగారు, వెండి, మద్యం, గంజాయి, వస్తువుల రవాణాలపై డేగ కన్నుతో పరిశీలన చేస్తున్నామని... ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎవ్వరు అతిక్రమించకూడదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా మరియు రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో నిఘాను పటిష్టవంతం చేశామన్నారు. ఎవరైనా తమ పరిధి దాటి

ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన విధంగా కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణరావు, జిల్లా నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం

**యల్లటూరు శ్రీనివాసరాజు**



రాజంపేట .ఏప్రిల్. 6 (తరణం ప్రతినిధి) రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులుయల్లటూరు శ్రీ నివాస రాజు ఆద్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి కడప జల్లా రాజంపేట నియోజకవర్గ జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆద్వర్యంలో ఏప్రిల్ 7 ఆదివారం ఉదయం 9గం.లకు రాజంపేట పట్టణం మన్నూరులో వున్న తోట కన్వెన్షన్ సెంటర్ లో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జనసేన పార్టీ నాయకులకు, జనసైనికులకు, వీర మహిళలకు తెలుగుదేశం పార్టీ మరియు బిజెపి కుటుంబ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు బంధువులతో పాటు తమకు సహకరించిన ప్రతి ఒక్కరి అమూల్యమైన సలహాలు సూచనల మేరకు ముందుకెళ్లేందుకు భవిష్యత్తు కార్యాచరణతో మనందరి అడుగులు కలిసికట్టుగా కొనసాగేందుకు ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అందరూ హాజరుకావాలని సాదరంగా ఆహ్వానించారు.

# 2024 ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం విజయం కోసం దళిత వాడల్లో ప్రచారం.

### పేదలను అభివృద్ధి చేయడమే వైసీపీ లక్ష్యం.
### వైయస్సార్సీపి దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లెం ఆనంద ప్రకాష్.

మదనపల్లి ఏప్రిల్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :2024 ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం విజయం కోసం దళిత వాడల్లో ప్రచారం నిర్వహిస్తు ప్రజలను చైతన్య పర్చడం జరుగుతోందని వైయస్సార్సీపి దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లెం ఆనంద ప్రకాష్ అన్నారు.శనివారం పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి వైఎస్ఆర్సిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ మేనెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి గా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లను గెలిపించాలని కోరారు. జగనన్న ప్రభుత్వంలో దళితులపై దాడులు పెరిగాయిని 27 సంక్షేమ పథకాలు ఏత్తివేసారన్న విమర్శలను తిప్పి కొట్టారు. సంక్షేమ పథకాల ద్వారా పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేసే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిందని వివరించారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. కావున గత మరియు ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని, ప్రజలకు జరిగిన మంచిని గుర్తించి వైసీపీ ని గెలిపించాలని కోరారు. పేదలకు మంచి చేస్తున్న ప్రభుత్వ చర్యలని ఓర్చుకోలేని



ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థ రహితం అన్నారు. డిబిటి ద్వారా నేరుగా నగదు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం పేదల ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు నడిపించడమే అన్నారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్లార్పు మధు, జిల్లా అధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి చెంద్రాయుడు, చౌడేపల్లి మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కురపతి అంజిబాబు, బ్యాంకు రెడ్డప్ప, డిష్ సూరిబాబు, కాటిపేరు భాస్కర, శంకరప్ప లు పాల్గొన్నారు.

# మండల లీగల్ కమిటీ సర్వీస్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన

### నీటి ఎద్దడి పై జడ్జికి ఫిర్యాదు



సిద్ధవటం ఏప్రిల్ 6(తరణం విలేఖరి) సిద్ధవటం మండలం కుమ్మరి నాయన పల్లి గ్రామంలో శనివారం మండల లీగల్ కమిటీ సర్వీస్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు క్రాఫ్ కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్, మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ ప్రకాష్,గ్రామ సర్పంచ్ ప్రతినిధి పులి బాలయ్య,ఉపసర్పంచ్ఎల్లారెడ్డి,గ్రామ ప్రజలుపాల్గొన్నారు ఈ సందర్భంగా సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరు ఎటువంటి తగాదాలకు పోకూడదని ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సమస్యలు పరిష్కారం కోసం లీగల్ కమిటీ సర్వీస్ ఆధ్వర్యంలో పరిష్కరించుకోవచ్చని ఆయన తెలియజేశారు గ్రామంలో నీటి సమస్యపై జడ్జి దృష్టికి గ్రామస్థులు ఫిర్యాదు చేశారు పెన్నా నది నుండి మంచినీరు ట్యాంకు లోకి రావడం లేదని, ఫిర్యాదు చేశారు డ్వాక్రా రుణమాఫీ డబ్బులు మా అకౌంట్లో జమ కాలేదని గ్రామ మహిళలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు

# బంధిత కార్మికుల రక్షణ మరియు పునరావాసం కార్యక్రమాలు

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్. బాబా ఫక్రుద్దీన్



కడప, ఏప్రిల్ 6 (తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్. బాబా ఫక్రుద్దీన్ 2024 ఏప్రిల్ 5 నుండి 2024 ఏప్రిల్ 11వరకు స్వేచ్ఛ ఆపరేషన్ దశ-%శ్రీశ్రీ%, "బంధిత కార్మికుల రక్షణ, పునరావాసం కార్యక్రమాలకు" సంబంధించి ఈరోజు అనగా 2024 ఏప్రిల్ 6 వ తేదీన వై వి స్ట్రీట్ లో ఉన్న షాపులలో



లేబర్ డిపార్ట్మెంట్ అధికారులతో మరియు పోలీస్ అధికారులతో రెస్క్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షాపు యజమానులు చిన్నపిల్లలతో పనులు చేయించుకోవడం చట్టరీత్యా నేరము, షాపులలో చిన్నపిల్లలతో పనులు చేయించుకోరాదు, వయసు ధ్రువీకరణ పత్రాలు తీసుకొని షాపులలో పని చేయించుకోవాలి, ఉచిత న్యాయ సహాయం మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎమ్. శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎం పాల్ జాన్సన్, జి శ్రీనివాసరెడ్డి, కె మునుస్వామి, దిశా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నిర్మలాదేవి మరియు షాపు యజమానులు పాల్గొన్నారు.

# నీలమ్మ వేపచెట్టు వద్ద ఏప్రియల్ 14,న మెగా రక్తదాన శిబిరం

(విశాఖపట్నం.ఏప్రియల్06, తరణం ప్రతినిధి)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 14,న విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు గోపికృష్ణ(జీకే)జనసేన ఫ్లోర్ లీడర్ 33,వ వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక 33,వ వార్డు లో గల నీలమ్మ వేపచెట్టు వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు కూడా పాల్గొని రక్తదానం చేయవలసిందిగా నిర్వాహకులు కోరుతున్నారు,ఎండాకాలం మొదలవడం కారణంగా రక్తం అందక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని కావున ప్రతి ఒక్కరు కూడా మీ మంచి హృదయంతో ఆలోచించి ఈ యొక్క మంచి కార్యక్రమంలో మీరు పాల్గొని మీరు రక్తదానం చేసి ఇంకో నలుగురితో రక్తదానం చేయించవలసిందిగా కోరుతున్నాం మనం ఇప్పటికీ ఎంతోమందికి ఈ రక్త దానం కార్యక్రమాల ద్వారా ఎన్నో ప్రాణాల్ని కాపాడడం జరిగింది మీలా ఎంతో మంది రక్తదానం చేయడం వల్ల మనం చాలా ప్రాణాల్ని కాపాడడం జరుగుతుంది ఈ మంచి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని రక్తదానం చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు,ఈ కార్యక్రమంలో 33వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు, నిర్వాహకులు రాజు ఆకుల పాల్గొన్నారు.

# అందరూ ఏకమవ్వాలి... విజయాన్ని సాధించాలి

### -కేసుల కు భయపడి బిజెపితో జగన్మోహన్ రెడ్డి కలిశారాంటూ ఏద్దేవా...
### - అన్ని విధాల వెనుకబడిన రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఏం చేశారో చెప్పాలి...
### -రాష్ట్రంలో దొంగలు కూనీకోరులు, రౌడీలు, రాజ్యమేలుతున్నారు
### -శ్రీకాంత్ రెడ్డి భూముల విలువను పెంచుకోవడానికి రాయచోటి జిల్లా
### -ఎల్లవేళలా మైనారిటీలకు అండగా నిలుస్తా... సమస్యల పరిష్కారానికి ముందుంటా...
### -టిడిపి,జనసేన,బిజెపి, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు...
### -ఎన్ డి ఎ కూటమి ఆత్మీయ సమావేశంలో ప్రసంగించిన మండిపల్లి



అన్నమయ్య ఏప్రిల్ 6 (తరణం బ్యూరో)చావో రేవో తెల్చుకునే సమయం ఆసన్నమైందని



అందరూ ఏకమై రాబోవు ఎన్నికలలో ఎన్ డి ఎ కూటమిని గెలిపించే దిశగా అడుగులు వేయాలని తెలుగుదేశం పార్టీ రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరు రింగ్ రోడ్డు సమీపంలో గల అభి కన్వెన్షనల్ వేదికగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన గ్రామ, మండల, నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు,ఆత్మీయులు,పార్టీ అనుభంద కమిటీ సభ్యులతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి నాపై నమ్మకం ఉంచి నాకు అసెంబ్లీ టికెట్లు కేటాయించిన మొట్టమొదటి వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర అన్ని విధాల అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే బిజెపితో టిడిపి కలిస్తే తన పైనున్న కేసుల విషయమై జైలుకు పంపుతున్న భయంతో బిజెపితో జగన్మోహన్ రెడ్డి కలిశారంటూ ఆయన ఎద్దేవా చేశారు. ఒకవైపు సంక్షేమం పేరుతో పథకాలు ఇస్తూ మరోవైపు నిత్యావసర సరుకులు,రవాణా, చమురు,విద్యుత్ సుంకాలను భారీగా పెంచి ప్రజలను నిలువుగా ముంచిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని విధాల వెనుకబడిన ప్రాంతం ఏదైనా ఉంది అంటే అది రాయచోటి నియోజకవర్గం అని ఇటువంటి ప్రాంతానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న శ్రీకాంత్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. దొంగలు,కూనీకోరులు,రౌడీలు రాజ్యమేలుతున్న పరిస్థితుల్లో ప్రస్తుతం రాష్ట్రంలో కనిపిస్తున్నాయన్న ఆయన నియోజకవర్గం చుట్టూ తనకున్న వేల ఎకరాల భూముల విలువలు పెంచుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి రాయచోటి జిల్లా చేశారని విమర్శించారు. టిడిపి ప్రచారానికి వెళితే స్వచ్ఛందంగా వేలాదిమంది ప్రజలు హారతులు పడుతున్నారని అన్నారు . టిడిపి జనసేన బిజెపి కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదన్నారు. ఎల్లవేళలా నియోజకవర్గ మైనార్టీలకు అండగా నిలుస్తానని వారి సమస్యల పరిష్కారానికై ఏ సమయంలో అయినా ముందు ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. ఫిర్యాదులు

### -జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!
### -కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు..
### 409 ఫిర్యాదులకు 401 పరిష్కారం
### రూ.2,00,29,590 ల నగదు,
### రూ.1,64,23,824 ల విలువైన లిక్కర్,
### ఇతర వస్తువుల సీజ్-జిల్లా ఎన్నికల అధికారి,
### జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప, ఏప్రిల్ 6 ( తరణం బ్యూరో)జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 394 ఫిర్యాదులు అందగా.. 388 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది అని అందులో భాగంగా.. 06-04-2024 (శనివారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది అని అన్నారు. మొత్తం 409 ఫిర్యాదులు అందగా.. 401 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 8 ప్రోగ్రెస్ లో ఉన్నాయి అని అన్నారు. ౨ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ప్రింట్ మీడియా ద్వారా 78 ఫిర్యాదులు అందగా.. 78 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది అని కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 48 ఫిర్యాదులు అందగా.. 47 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది అని 1 ప్రోగ్రెస్ లో ఉంది అని అన్నారు. డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 8 ఫిర్యాదులు అందగా.. 7 పరిష్కరించడం జరిగింది అని 1 ప్రోగ్రెస్ లో ఉంది అని అన్నారు . ఎన్.జి.ఎస్.పి.1950) ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కరించడం జరిగింది అని 1 ప్రోగ్రెస్ లోవుంది అని అన్నారు. ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 212 ఫిర్యాదులు అందగా 211 పరిష్కరించడం జరిగింది అని 1 ప్రోగ్రెస్ లో ఉన్నాయని అన్నారు.సోసియల్ మీడియా ద్వారా 40 ఫిర్యాదులు అందగా... 40 పరిష్కరించడం జరిగింది అని ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 9 ఫిర్యాదులు అందగా.. 9 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది అని అన్నారు. ఆఫ్ లైన్ ద్వారా 10 ఫిర్యాదులు అందగా.. 5 పరిష్కారమయ్యాయి అని 5 ప్రోగ్రెస్ లో ఉన్నాయి అని అన్నారు. సి.విజిల్ ద్వారా మొత్తం 187 కేసులు నమోదు కాగా అందులో 97 నిజనిర్ధారణ కాగా, 90 నిరాధారమైనవిగా గుర్తించడమైనది అని అన్నారు. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (06-04-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.2,00,29,590 ల మేర నగదు, రూ.1,64,23,824 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది అని 618 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగింది అని అన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.